


నిష్పక్షపాత వార్తల నిలయం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక





బుధవారం 18-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 275 రూ॥ 6.00


# ఐదేళ్లు గడవాలంటే అమ్ముడుపోక తప్పదు!

- కొత్త రాజకీయం.. అభివృద్ధి మంత్రం!
- ఓట్లు కొనాలే.. గెలిస్తే అమ్ముడు పోవాలే!
- పార్టీలకే నైతిక విలువలు లేవు, మనమెంత అనుకోవాలె.
- గెలిచిన తెల్లారే పదవి కోసమో, పైసల కోసమో పార్టీ మారాలే!
- గెలిచిన కండువా తీసేసి, అధికార పార్టీ కండువా కప్పుకోవాలె.

- పార్టీ పేరు మీద గెలిచినా అధికార పార్టీ కి దగ్గరగా ఉండాలే.
- పెట్టిన పెట్టుబడికి నాలుగింతలు సంపాదిచుకోవాలె!
- పార్టీలు ముఖ్యం అనుకుంటే అప్పులు తీరవు!
- పైసలు సంపాదించాలంటే పనులు దక్కవు!
- రాజకీయంగా ఇబ్బందులు రావొద్దనుకుంటే అధికార పార్టీ దోస్తీ కావాలే!
- మళ్ళీ ఎలక్షన్ లకు సొమ్ములు కావాలే.




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888








## ఎమ్మెల్యే స్థాయి నుంచి కౌన్సిలర్, ఎంపీటీసీ దాకా ఎగిరిపోవాలి

- ఓడిపోయియినా అప్పుల పాలు కాకుండా ఉండాలే.
- దీపమున్నప్పుడే ఇల్లు సక్కబెట్టుకోవాలె!
- ఒక్కసారి గెలిచినా మూడు తరాలకు సరిపడ సంపాదించాలి.
- పైసలుంటే ఏ పార్టీలో నైనా చేరొచ్చు.. రాజకీయం చేయొచ్చు.

హైదరాబాద్, నేటిధాత్రి:

రాను రాను రాజకీయాలలో తీరు మారుతోంది. నాయకుల్లో అవకాశ వాదాలు పెగుతున్నాయి. ఏ నాయకుడు ఎప్పుడు ఏ పార్టీలో వుంటాడో అన్నది ఎవరూ చెప్పలేని రోజులొచ్చాయి. ఎన్నికల వరకు ప్రత్యర్థులు. తర్వాత ఏ పార్టీతో సంబంధాలు కలుపుకుంటారో అర్ధం కాని పరిస్తితులు. ఇదేకొత్త రాజకీయం. నాయకులు చెప్పే అభివృద్ధి మంత్రం. ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయడం కోసమంటూ మాటలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఎన్నికల ముందు పార్టీలు మారితే రాళ్లతో కొట్టండని పిలుపునిస్తారు. ఎన్నికల తర్వాత అదే నాయకులు పార్టీ పిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు. ఎక్కడికి పోతుంది సమాజం అని ఎవరూ అడగొద్దు. ఎన్నికల దాకానే మనకు వంగి వంగి దండాలు. పార్టీలను నమ్మిన జనం పిచ్చోళ్లు? అని నాయకులు నవ్వుకుంటారు. అయినా జనం మారరు. నాయకులు మారరు. ఎందుకంటే ఎన్నికలొచ్చినప్పుడు ఓట్లు కొనాలి. అదృష్టం బాగుండి గెలిస్తే అధికార పార్టీలోకి వెళ్లిపోవాలి. రాజకీయ పార్టీలకే సిద్దాంతాలు లేవు. నైతిక విలువలు అసలే లేవు. అలాంటప్పుడు నాయకులు వుండాలని కూడా అనుకోవడం సరైంది కాదేమో? నాయకులు పార్టీలకు బానిసలు కాదు. పల్లకి మోసే బోయిలు కాదు. గెలిచిన తర్వాత వారి ఇష్టం. మనస్సాక్షి చెప్పినట్లు నడుచుకోవడం అని సర్ధిచెప్పుకోవడం. అంతే.. గెలిచిన మరునాడే పార్టీ మారాలే. నిధుల కోసమో, పదవులకోసమో, కాంట్రాక్టుల కోసమో, ఆఖరుకు పెట్టిన పెట్టుబడి రాబడి కోసమో పార్టీ మారాలే? అంతే!! ఇదే రివాజు ఇప్పుడు. గెలిచిన కండువా వెంటనే తీసెయ్యాలి. అదికార పార్టీ కండువా కప్పుకోవాలి. ఏ పార్టీ మీద గెలిచిన సరే అధికార పార్టీకి మాత్రమే దగ్గరుండాలి. సొంత పార్టీకి దూరమవ్వాలి. అది ఎమ్మెల్యే అయినా, జడ్పీటిసి, ఎంపిటిసి, కౌన్సిలర్ ఎవరైనా సరే పార్టీ మారితేనే ఇప్పుడు పరపతి. మీడియాలో కూడా నిత్యం కనపడేది. వార్తల్లో వుండేది. జనం మర్చిపోకుండా వుండే రాజకీయ స్ట్రాటజీ. కొత్తగా వున్నా, అది వింతగా వున్నా ఇదే నయా రాజకీయం. నిత్యనూతనం. జనం నోళ్లలో నానే నాయకత్వం. ప్రతిపక్ష పార్టీలో నోరు తెరవకుండా వుండడంకన్నా, అదికార పార్టీలో చేరి నోరు మూసుకున్నా మీడియా వచ్చి మాట్లాడిస్తుంది. పుణ్యానికి ప్రచారం దక్కుతుంది. పార్టీలే ముఖ్యమనుకుంటే ఎన్నికల్లో పోటీ చేసేందుకు పెట్టిన పెట్టుబడి రాదు. అప్పులు తీరవు. ఎన్నికల కోసం, రాజకీయం కోసం, జనం సేవ కోసం ఇంత కాలం పెట్టిన ఖర్చులు చేతికి రావాలే. గెలిచేదాకా ఖర్చు పెట్టి, గెలిచినంక ఖర్చు చేయాలంటే మళ్లీ డబ్బులు కావాలి. అందుకే అదికార పార్టీ వైపు చూడాలి. ఒక వేళ మళ్లీ ఎన్నికల్లో అవకాశం వస్తుందో రాదో? ఒక వేళ వచ్చినా మళ్లీ నిలబడాలన్నా, గెలవాలన్నా సొమ్ములు కావాలి. దీపమున్నప్పుడు ఇల్లు చక్కదిద్దుకోవాలి. ఎమ్మెల్యే స్థాయి అయితే ఒక్కసారి గెలిస్తే చాలు మూడు తరాలకు సరిపడా సంపాదించాలే. ఎమ్మెల్యే అయి కూడా ఏమీ లేదంటే కూడా నామూషీగా చూసే రోజులు. నిజాయితీ పరుడు అని పేరు ఈ రోజుల్లో సరిపోదు. ఇంటికి వచ్చిన కార్యకర్తలకు కడుపు నిండా బువ్వ పెట్టాలే. ఏదైనా ఆపదుందంటే నాలుగు పైసలు జేబుల పెట్టాలే? లేకుంటే కార్యకర్తలు గోడ చాటు నుంచి తిట్టే తిట్లు వినకుంటూ చెవులు మూసుకోవాలే. దానికన్నా పార్టీ మారితే చాలు. పైసలుంటే ఏ పార్టీలోనైనా చేరొచ్చు. పదవి పరపతి పొందొచ్చు. నలుగురు అనుచరులను ఎప్పుడూ వెంట తిప్పుకోవచ్చు. అందుకే కౌన్సిలర్ అయినా సరే అవకాశమొస్తే పార్టీలు వెంటనే మారాలే.. ఇదే రాజకీయ ట్రెండ్.. మున్సిపల్ చైర్మన్ల ఎంపికలు పార్టీల కలయికలు చూస్తే స్పష్టంగా అర్ధమౌతోంది. నిన్నటి దాకా రాజకీయం రణ క్షేత్రంలో బద్ద శుత్రవులుగా కొట్లాడుకున్నా సరే పదవుల కోసం కలిసి పోవాలే. కలిసిపోవాలి. కడుపులో కత్తులు వున్నా, కౌగిలించుకోవాలే. కలిసిపోవాలే. పదవులంటేనే ఆత్మీయతలు. ఎన్నికలయ్యే దాకా ఎత్తులు పై ఎత్తులు ఎన్ని వేసుకున్నా సరే, పదవుల కోసం ఒకరి ఒకరు తోడు నీడలు కావాలే. పదవులు పంచుకోవాలే. ఎన్నికల ముందు ఎన్ని మాట్లాడుకున్నా అన్నీ పూరామాఫ్ అనుకోవాలే. ఫైటింగ్‌లో శత్రువులు కాని, పదవులకు అందరూ స్నేహితులే అనే రాజకీయాలు నేర్చుకోవాలి. పదవుల పందేరంలో పార్టీల కోపతాపాలన్నీ పక్కపెట్టాలే. అంతే పదవులొస్తే అదే పదివేలు అనుకోవాలే. దిజగారిన రాజకీయాలకు పరాకాష్ట అని జనం అనుకుంటే నవ్వుకున్నా పట్టించుకోవద్దు. జనం నమ్మకాలతో పుంజీతమాటలాడుకోవాలే. లేకుంటే రాజకీయాలు చేయలేరు. జనం మధ్యలో వుండలేరు. అన్ని ఎన్నికల ముందు బిఆర్ఎస్ బిజేపి ఒక్కటే అని కాంగ్రెస్ విమర్శలు విన్నాం. కాని ఇప్పుడు ఏ పార్టీ ఏ పార్టీకి మద్దతు అనేది ఆలోచించకూడదు. కాంగ్రెస్ బిజేపి ఒక్కటే అంటూ బిఆర్ఎస్ అనేకసార్లు ప్రచారాలు చేసుకున్నారు. ఇప్పుడు ఎవరికి ఎవరు మిత్రులో అర్ధం కాకుండా చేసుకుంటున్నారు. అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు బిజేపి మద్దతిచ్చింది. మున్సిపల్‌లో కలిసిపోయింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్క తాను ముక్కలే అని బిజేపి అనేక మార్లు ప్రచారాలు. మున్సిపల్‌ఎన్నికల ముందు బీరాలు పలికిన నాయకులు. పదవుల విషయానికి వచ్చే సరికి అక్రమ కలయికలు. పదవులు వస్తే చాలు మేము మేమంతా ఒ క్కటే. జనాలను పిచ్చోళ్లను చేయడమే రాజకీయమంటే. రాజకీయాలంటే సామాన్యులకు అర్ధం కావని మరోసారి తెలంగాణలో రాజకీయ పార్టీలు నిరూపించాయి. మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వచ్చాయి. చాల వరకు మెజార్టీ చైర్మన్ స్దానాలు కాంగ్రెస్ గెల్చుకున్నది. అయితే కొన్ని చోట్ల హంగ్ పలితాలు కనిపించాయి. వాటిని కైవసం చేసుకోవడం కోసం పార్టీలు తమ సిద్దాంతాలు పక్కన పెట్టేశాయి. నీతి మాలిన రాజకీయాలకు తెరతీశాయి. అందులో ఈ పార్టీ, ఆ పార్టీ అనే తేడా లేదు. అన్ని పార్టీలు ఇందుకు మినహాయింపు కాదు. లేదని మరోసారి రుజువు చేశాయి. ఇంత కన్నా దిగజారుడు తనం వుంటుందా? అని ఎవరూ అనుకోవద్దు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు రాజకీయ నిర్ణయాలు ఇలాగే వుంటాయని నాయకులు అనుకున్నారు. ఇంతకు మించి ఏమీ చేయలేక ఇలా చేయకతప్పడం లేదని మద్దతు పలుకుతున్నాయి. వీలైన చోట్ల గెలిచిన కౌన్సిలర్లను,కార్పోరేటర్లను లాగేసుకున్నారు. వీలు కాని చోట పరస్పరం సహకరించుకున్నారు. ఫలితాలు వెలువడిన నుంచి ఈ అక్రమ రాజకీయాలు మొదలు పెట్టారు. ఖమ్మం జిల్లాలో ఓ మున్సిపాలిటీలో కమ్యూనిస్టులు మెజార్టీ స్దానాలు గెల్చుకున్నారు. అక్కడ తామే చైర్మన్ గిరి ఏలుతామని సిపిఐ చెప్పింది. కాని కాంగ్రెస్ ససేమిరా అని చెప్పింది. ఇ ంతలో బిఆర్ఎస్ రంగంలోకి దిగింది. మేము మద్దతిస్తామని చెప్పింది. అందుకు సిపిఐ కూడా సరే అన్నది. కాని రాత్రికి రాత్రే మళ్లీ సమీకరణాలు మారిపోయాయి. నిన్నటి దాకా మాతో పొత్తులో వుండి, ఇప్పుడు బిఆర్ఎస్ మద్దతు తీసుకోవడం సరైంది కాదని కాంగ్రెస్ ఒక అడుగు వెనక్కి వేసింది. చెరి సగం చైర్మన్ పీఠం అని బేరం పెట్టింది. రెండున్నరేళ్లపాటు ఒకరు, మరో రెండున్నరేళ్లపాటు ఇంకొకరు అని ఒప్పందానికి వచ్చాయి. మధ్యలో దూరిన బిఆర్ఎస్‌కు చేదు అనుభవం ఎదురైంది. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమిలో ప్రధాన బాగస్వామిగా వున్న కమ్యూనిస్టులతో పొత్తుకు వెళ్లడం బిఆర్ఎస్ దిగజారుడు తనానికి నిదర్శనం. దాన్ని అదిగమించి కాంగ్రెస్ పన్నిన వ్యూహం బిఆర్ఎస్‌కు


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి


దిమ్మతిరిగేలా చేసింది. ఇదేం రాజకీయమని అనుకునేలో లోపు చైర్మన్ల ఎన్నికల్లో అన్ని పార్టీలు ఒక్కటయ్యాయి. ఏ పార్టీ ఏ పార్టీకి మద్దతు పలుకుతున్నాయో అర్ధం కాని అయోమయ పరిస్దితులు వచ్చి చేరాయి. కొన్ని చోట్ల బిఆర్ఎస్ బిజేపి మద్దతు పలికింది. కొన్ని చోట్ల బిజేపికి కాంగ్రెస్ మద్దతు తెలిపింది. అసలు కాంగ్రెస్ , బిజేపిలు మద్దతు తెలుపుకోవడం విచిత్రం. ఇది బిజేపి నాయకులు ఎలా జీర్ణించుకుంటున్నరన్నది పెద్ద ప్రశ్న. రాజకీయంగా దేశ వ్యాప్తంగా బద్ద శత్రువులు. ఓ వైపు దేశమంతా కాంగ్రెస్‌ను తూడ్చేసిన బిజేపితో పొత్తు పెట్టుకొని చైర్మన్ పదవుల ఎంపికలో లాలూచి పడే పరిస్దితి ఎందుకొచ్చింది. పార్టీ వర్గాలు ఏం చేస్తున్నాయి. ఎందుకు స్పందించకుండా వున్నాయి. బిఆర్ఎస్ పార్టీని నిత్యం తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్లే ఎంపి రఘునందన్ రావు బిఆర్ఎస్‌కు మద్దతు పలికినట్లు వార్తలు రావడం విచిత్రంగా వుంది. ఎక్స్ అఫీషియో సభ్యులుగా తమ ఇష్టాను సారం ఓటింగ్ వేయొచ్చని పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా? కాంగ్రెస్, బిజేపి కలిసి బిఆర్ఎస్‌ను పూర్తిగా తుడిచి వేయాలని పదే పదే ప్రకటనలు చేసే కరీంనగర్ ఎంపి. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మేయర్ పీఠంకోసం పరోక్షంగా బిఆర్ఎస్ మద్దతు తీసుకున్నారు? ఇదెక్కడి రాజకీయం?



# నేటిధాత్రి®

తెలుగు వార్తా పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం




బుధవారం 18-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 275 రూ|| 6.00



# రాష్ట్ర సాధకుడిగా చిరస్థాయిగా నిలిచిన
# కేసీఆర్







## ఒంటిచేత్తో ఉద్యమాన్ని ప్రారంభించిన ఘనుడు



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- తెలంగాణను ఒక్కతాటిపై నడిపిన నాయకుడు
- కష్టసాధ్యమైన లక్ష్యాన్ని కసిగా సాధించిన నేత
- తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన నాయకుడు
- బీఆర్ఎస్‌గా పేరు మార్పు తర్వాత మొదలైన కష్టాలు
- దెబ్బతీసిన తనకు తిరుగులేదన్న అతివిశ్వాసం
- మంత్రుల అవినీతిని పట్టించుకోకపోవడం పెద్ద తప్పిదం
- వాస్తు ప్రకారం కట్టిన సెక్రటేరియట్ నిర్మాణం
- అది పూర్తయింది...పార్టీ ఓడింది
- నమ్మకాలతో పాలన సాగదు
- వాస్తవ దృక్పథంతోనే అది సాధ్యం
- స్వీయ తప్పిదాలే దెబ్బతీసిన వైనం


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి












**హైదరాబాదు, నేటిధాత్రి:**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఫిబ్రవరి 17న తన 722వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. తొలుత కాంగ్రెస్‌లో తన పొలిటిక్ కెరీర్‌ను ప్రారంభించినా, 1983లో తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత మహానటుడు ఎన్టీఆర్ వీరాభిమానిగా పార్టీలో చేరి 2001 వరకు కొనసాగి, ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం తెలంగాణ రాష్ట్రసమితిని (టీఆర్ఎస్)ను స్థా పించి దాదాపు దశాబ్దన్నరకాలంపాటు అప్రతిహతంగా ఉద్యమాన్ని ఉర్రూతలూగించారు. కాంగ్రెస్ యువ నాయకుడి స్థానంనుంచి ఆయన ప్రస్థానం తెలంగాణ రూపశిల్పి దశకు ఎదిగింది. తెలంగాణకు జరుగుతున్న నష్టంపై మొదట్లో కేవలం ఈ ప్రాంత మేధావులు మాత్రమే సుదీర్ఘ చ ర్చించేవారు. వీరిలో ప్రొఫెసర్ జయశంకర్, బియ్యాల జనార్ధనరావు, కాళోజీ నారాయణ రావు వంటి ఉద్దండులుండేవారు. తర్వాత ఈ ఉద్యమాన్ని ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లడానికి వీలుగా అప్పటికి తెలుగుదేశంలో వున్న కేసీఆర్‌ను వీరు మోటివేట్ చేయడంతో చివరకు ఉద్యమ నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి అంగీకరించి, రంగంలోకి దిగారు. ఆయన ఉద్యమపథంలోకి ప్రవేశించిన కాలంలో ఎవరికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందన్న నమ్మకం ఏకోశానా వుండేది కా దు. పైకి ఎవరైనా మద్దతు పలికినా ఇది సాధ్యమయ్యేది కాదని చాటుమాటున పెదవి విరిచిన రోజులవి. అంతటి అపనమ్మక పరిస్థితుల మధ్య చిమ్మచీకట్లో ఉద్యమం అనే లాంతరు పట్టు కొని ప్రత్యేక రాష్ట్ర సాధన అనే వేకువ వైపునకు ప్రయాణం సాగించారు. ఎవరు తోడున్నా లేకున్నాలక్ష్యం వైపు నిజాయతీగా సాగితే తర్వాతి కాలంలో క్రమంగా మద్దతు లభిస్తుందన్న సత్యం కేసీఆర్ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ పథాన్ని గమనిస్తే తేలిగ్గా అర్థమవుతుంది. తెలంగాణ తెలుగు యాసలో పదాల గారడీతో విషయాన్ని విడమరచి చెప్పి సమాజాన్ని తనవైపు కు తిప్పుకున్న ఆధునిక యుగ నాయకుడుగా రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు. ప్రతి మనిషి పుట్టుకకు ఒక కారణం వుంటుందని కర్మసిద్ధాంతం చెబుతుంది. కానీ కొందరి పుట్టుక కొన్ని అనూహ్య మార్పులకు దోహదపడుతుంది. నిజానికి తెలంగాణ సమస్య మేధావుల మెదళ్లలో నానుతున్నా, ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మేధోమథనం చేసిన వారు, కేసీఆర్‌ను ఎంపిక చేసిన తీరు, సమయం అత్యద్భుతం! అంటే సరైన సమయంలో, సరైన నాయకుడిని ముందుకు తీసుకురావడంలో వారు అత్యద్భుత మేధస్సును ప్రదర్శించారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ నమ్మకాన్ని కేసీఆర్ వమ్ము చేయలేదు. రాష్ట్రాన్ని సాధించి, అంతకు ముందు ఎవరూ కలలో కూడా ఊహించని ఒక గొప్ప దృశ్యాన్ని ఆవిష్కరించారు. నిజం చెప్పాలంటే కేసీఆర్ తెలంగాణ సాధనకే జన్మించిన నాయకుడుగా చెప్పుకోవాలి. కేసీఆర్ దగ్గర గొప్పతనమేమంటే, పనిలోకి దిగే ముందు, దాని గురించి సంపూర్ణమైన అవగాహన ఏర్పరచుకోవడం. ఇది ఆయన వద్ద నేర్చుకోవలసిన అత్యంత ముఖ్యమైన లక్షణం. పనిపై అవగాహన ఏర్పరచుకున్నప్పుడు రాబోయే ఒడిదుడుకులను ముందుగానే అంచనా వేసి, తదనుగుణంగా తగిన వ్యూహంతో ముందుకు సాగవచ్చు. ఉద్యమంలో చావో రేవో అనే దశ వస్తుందన్నది, గొప్ప పో రాటాలు, ఉద్యమాలను పరిశీలించినవారికి, వాటిల్లో పాలుపంచుకున్నవారికి బాగా తెలుస్తుంది. అహింసా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహాత్మాగాంధీ కూడా 1942లో క్విట్ ఇండియా ఉద్య మంలో 'సాధించు లేదా మరణించు' అని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కూడా ఆమరణ నిరాహారదీక్ష చేసి మరణం అంచుల వరకు వెళ్లిన తర్వాతే ఒక్కసారి పరిస్థితులు మారిపోయి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోవ డానికి మార్గం సుగమమైంది. అంతకుముందు ఉ ద్యమం ఎంతటి తీవ్రస్థాయికి చేరుకున్నా, రాజకీయాలు, ప్రతి రాజకీయాలు నడిచాయే తప్ప రా ష్ట్రోదయం జరుగుతుందన్న విశ్వాసం ఏర్పడలేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దిశగా రాజకీ యాలను ఒక్కసారిగా మలుపు తిప్పిన 2009లో కేసీఆర్ చేసిన 11రోజుల నిరాహారదీక్ష చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

2014లో రాష్ట్రం ఆవిర్భవించి, తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కేసీర్ 2023 వరకు తిరుగులేని నాయకుడిగా రాష్ట్రాన్ని పాలించారు. ఆయన పాలనా కాలంలో ఎన్నో సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు అమల్లోకి తెచ్చారు. ఆయన ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ, రైతుబం ధు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకే ఒక గొప్ప మణిహార మని చెప్పాలి. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా మలచిన గొప్ప ప్రాజెక్టు. తక్కువ కాలంలో ఈ ప్రాజెక్టును పూర్తిచేసిన లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చిన ఘనత కేసీఆర్‌దే. మేడిగడ్డ వద్ద ఒక పిల్లర్ కుంగినంత మాత్రాన ప్రాజెక్టు వైఫల్యం కాదు. మరమ్మతులు చేసుకుంటే సరిపోతుంది. ఎటువంటి ప్రాజెక్టుకైనా నిర్మించిన తర్వాత కొన్ని సమస్యలు రాకమానవు. ఇది సహజం. వాటిని ఒక్కసారి పరిష్కరిస్తే ప్రాజెక్టులు అజరామరంగా నిలిచిపోతాయి! ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం రాజకీయ కక్షలను పక్కన బెట్టి, లక్షలాది రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని కాళేశ్వరం మరమ్మతులను వేగంగా పూర్తిచేయాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో రాష్ట్రంలో విపరీతం గా విద్యుత్ కోతలుండేవి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 24/7 కరెంటు సరఫరా చేసి శభాష్‌అనిపించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఇదే పద్ధతిని అనుసరించి, అక్కడి ప్రజలకు నిరంతరం విద్యుత్ అందుబాటులోకి తీసుకురావడం చరిత్ర!

ఎంతటి గొప్ప నాయకులైనా, కొన్ని లోపాలుండటం సహజం. కేసీఆర్ అందుకు అతీతుడు కా దు. ఆయన తన కెరీర్‌లో చేసిన తప్పిదం, టీఆర్ఎస్‌ను, బీఆర్ఎస్‌గా మార్చడం. అప్పటినుంచే కష్టాలు మొదలయ్యాయి. ఉద్యమకాలంలో దాదాపు దశాబ్దన్నరపాటు ప్రజల నోళ్లలో విపరీతం గా నానిన తెలంగాణ రాష్ట్ర సమితి స్థానంలో భారత రాష్ట్ర సమితిగా మార్చిన పేరు అంతగా ఆకర్షించలేకపోయింది. ఉద్యమకాలంలో టీఆర్ఎస్ అనేది రాష్ట్ర సాధనకు ప్రధాన అస్త్రంగా ఉపయోగపడింది. అదే బీఆర్ఎస్‌గా మార్చిన తర్వాత, ఉద్యమం నాటి స్థాయి పరిస్థితులు లేవు కనుక దీనిపై ప్రజల్లో పెద్దగా స్పందన కలగలేదు. ఒకరకంగా చెప్పాలంటే బీఆర్ఎస్ పేరు అచ్చిరాలేదే మోననిపిస్తుంది. ఇప్పటికైనా టీఆర్ఎస్‌గా మార్చుకొని రాజకీయాలు చేస్తే కలిసిరావచ్చునేమో. బీఆర్ఎస్‌గా మార్చిన తర్వాత పార్టీ పతనం మొదలై 2024 నాటికి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా గెలుచుకోని స్థాయికి దిగజారిపోయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయానికి కేసీఆర్ రాజకీయంగా చేసిన రెండు తప్పులు ప్రధాన కారణమని చెప్పాలి. మొదటిది ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నిర్లక్ష్యం చేయడం కాగా రెండవది రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేయించడం. ఈ రెండూ కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చునేలా చేశాయి. తన మంత్రివర్గంలోని చాలా మంది మంత్రులు విపరీతమైన అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తినా ఆయన పట్టించుకోలేదు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ మాదిరిగానే తనకూ తిరుగుండదన్న అతి విశ్వాసాన్ని ప్రదర్శించారు. కనిమొళి అరెస్టయి తీహార్ జైలుకెళ్లినప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి ఎంతగా విలవిలలాడారో, ఇక్కడ లిక్కర్ స్కామ్‌లో కవిత అరెస్టయి తీహార్ జైలుకు వెళ్లినప్పుడు కూడా కేసీఆర్ ఒక తండ్రిగా తీవ్ర మనోవేదనకు గురైవుంటారు. ఇప్పుడు అదే కుమా ర్తె కవిత తన పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తుండటం, వృద్ధాప్యంలో ఆయనకు తీరని క్షోభ కలిగించే అంశం. ప్రస్తుతం ఆయన వయసు 72 సంవత్సరాలు, గతంలో కిందపడి తుంటి విరిగిన నేపథ్యంలో గతంలో చూపిన ఉద్యమ ఉత్సాహం, వ్యూహ ప్రతివ్యూహ చాతుర్యాన్ని ఇప్పుడు ఆయన ప్రదర్శించలేకపోవచ్చు. కాకపోతే కేటీఆర్, హరీష్‌రావులు కాంగ్రెస్‌ను సమర్థవంతంగా కాంగ్రెస్‌ను ఎదిరిస్తూ వస్తున్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఇంగా గట్టి సానుకూలత వున్నదన్న సంగతి స్పష్టమైంది. స్థానిక ఎన్నికల్లో దిగువస్థాయి నాయకుల్లో ఆ యారాం, గయారాంలు, కప్పదాట్లు, జంపింగ్‌లు సర్వ సాధారణం కనుక రాబోయే అసెంబ్లీ ఎ న్నికలకు వీటిని ప్రాంతిపదికగా కొంతవరకు మాత్రమే తీసుకోగలం కానీ, పూర్తిగా ఆధారపడి ఒక నిర్ణయానికి రావడం కష్టం. ఏతావాతా చెప్పొచ్చేదేమంటే బీఆర్ఎస్ ఇంకా తెలంగాణ ప్రజల్లోతన బలాన్ని పూర్తిగా కోల్పోలేదన్నది సుస్పష్టం. ఇదిలావుండగా కేసీఆర్ తెలంగాణ భవన్‌లో తన 72వ పుట్టినరోజు వేడుకలను 72కిలోల కేక్ కట్‌చేసి మరీ ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. మద్దతుదార్లు ఆయన పునరాగమనాన్ని తీవ్రంగా ఆకాంక్షిస్తున్నా, ప్రత్యర్థి రాజకీయాలు, ప్రతికూలతలు ప్రస్తుతానికి అడ్డంకిగా వున్నాయి. రానున్న కాలంలో ఆయన మరింత ఉత్సాహంగా పార్టీకి పునర్ వైభవం తీసుకురావాలని ఆకాంక్షిద్దాం.



నిజాల్ని నిర్భయంగా వెల్లడించే పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 18-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 275 రూ॥ 6.00




## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా

12లో

## లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

- ఇప్పటికే హైదరాబాద్‌లో ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు
- బయో ఏషియా సదస్సులో విదేశీ ప్రతినిధులతో సీఎం చర్చలు

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు

12లో



## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:
రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

12లో

## 19న ఢిల్లీకి సీఎం రేవంత్ బృందం

- కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు
- కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

12లో

# "నేటిధాత్రి" ఎఫెక్ట్




## "ఢిల్లీ"కి తాకిన "నేటిధాత్రి"సెగ

# "సివిల్ సప్లై"శాఖలో భారీ ప్రక్షాళన?

## మిల్లర్లు కేంద్రానికి చెల్లించాల్సిన బకాయిలను "ఢిల్లీ"లో రేవంత్ ,ఉత్తమ్ ముందు పెట్టిన కేంద్ర మంత్రి

### కొంతమంది అవినీతి అధికారులపై సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సీరియస్.

### పై స్థాయి నుంచి కిందిస్థాయి వరకు త్వరలో బదిలీలు.

### గతంలో సివిల్ సప్లై శాఖలో జరిగిన అవినీతి అక్రమాలను ముఖ్యమంత్రి కి సివిల్ సప్లై శాఖ మంత్రికి కమిషనర్ కి తెలియపరచడంలో అలసత్వం చూపిన అధికారులందరికి ట్రాన్స్ఫర్లు?

### నాలుగు సంవత్సరాల నుండి కేంద్రంతో నాటకాలాడుతున్న మిల్లర్లు?

## పూర్తి కథనం త్వరలో మీ "నేటిధాత్రి"లో.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



- 72 కిలోల కేక్ కట్ చేసిన పార్టీ నేతలు
- తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కేసీఆర్ మళ్లీ సిఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని
- ముమ్మాటికీ కేసీఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత అన్న కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:
బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమ కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటెర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి

జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. ఎవరైతే స్వాతంత్య్రం తెచ్చిండో తమ జాతికి, ఆయనను జాతిపితగా ప్రజలు పిలుచుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. పెద్దమనిషి, మా తెలంగాణకు బాపు లాంటి పెద్దమనిషి కాబట్టే ఇవాళ మేము గర్వంగా చెప్తున్నాం సర్వసాధారణంగా ఏ తండ్రి అయినా ఆ కొడుకుకు, ఆ పిల్లలకు హీరోగా ఉంటారు. కానీ నా తండ్రి ఇవాళ తెలంగాణకు హీరో, అది తెలంగాణ జాతికి మొత్తానికి హీరో. ఇది వాస్తవం. కొంతమంది మాట్లాడుతున్నారు ఆనవాళ్లు చెరిపేస్తామని. కేసీఆర్ జన్మదిన సందర్భంగా నేను చెప్తా ఉన్నా తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు కదా..! దాన్ని ఎట్లా చెరిపేస్తావురా సన్నాసి..? నువ్వు మమ్మల్ని ఎన్ని తిట్టినా, ఎన్ని



బూతులు మాట్లాడినా ఒకటి మాత్రం వాస్తవం.. ఆయన ఒక శిఖరం, నువ్వు ఒక శునకం. నీ స్థాయి గదే, నీ బతుకు గదే. అందుకే నీకంటే ఇవాళ తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు తెలుసనన్నారు.

## మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

### ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు




హైదరాబాద్, నేటిధాత్రి:
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలపై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు. ఇవాళ చైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం పనితీరు నామ్ కే వాస్తేగా ఉంది. ఇబ్రహీం పట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీ లో హంగ్ వచ్చినా ఇష్టాను సారంగా ప్రవర్తించారు. పోలీసులను ఉపయోగించి వాళ్లకు అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. గవర్నమెంట్ సంస్థలాగా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.




## బీఆర్ఎస్, బీజేపీ పొత్తుకు మున్సిపల్ ఎన్నికలు తొలిమెట్టు

- మహిళలు, వృద్ధులు సహా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి
- మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు సహా హామీల అమలుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- మహిళలతో కలిసి ప్రజాభవన్ ముట్టడి
- కాంగ్రెస్ పార్టీ హామీల అమలుకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేస్తూ వరుస కార్యక్రమాలకు జాగృతి ప్రణాళికలు

12లో

## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్



- ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
- కోర్టుక పాస్ పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

12లో

హైదరాబాద్, నేటిధాత్రి:
టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్

# ఉమ్మడి వరంగల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కేసీ ఆర్ జన్మదిన వేడుకలు



**హన్మకొండ, నేటిధాత్రి:** మంగళవారం రోజున వరంగల్ ఉమ్మడి జిల్లా బి ఆర్ ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ అధినేత, తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా బి ఆర్ ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది గుర్రాల వినోద్ కుమార్ నేతృత్వంలో హనుమకొండ లోని బి ఆర్ ఎస్ లీగల్ సెల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణి చేశారు, ఈ సందర్భంగా "కెసిఆర్ లాంగ్ లైవ్ "అంటూ నినాదాలు చేస్తూ కెసిఆర్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆ తరువాత జనార్దన్ గౌడ్, గణేష్ , రంజిత్ పత్రిక ముఖం గా గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో బి ఆర్ ఎస్ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ గోకికర్ శివరాజ్ సీనియర్ న్యాయవాదులు, సహోదర్ రెడ్డి, తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, వద్ది రాజ్ గణేష్, శ్యామ్ సుందర్ రావు, సోమేశ్వర్ రావు, చింతం సదానందం, ములుగూరి రంజిత్, నబి, వసంత్, వెంకటేశ్వర్ రావు బి, సిద్ధం యుగేందర్, వెంకట రమణ, శ్రీరాం కిరణ్, వేణుపటేల్, నాయిని రవి,శ్రీ రామ్,కొండయ్య, ఎలామాద్రి రవి,అనిల్ నాయక్, రమేష్, నాగరాజు తది తర న్యాయవాదులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సూపర్వైజర్.

**చిట్యాల, నేటిధాత్రి:**
చిట్యాల మండలం లోని నైన్ పాక పాక గ్రామంలో ఉన్న మూడు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి టీచర్స్ మరియు ఆయాలకు తగు సూచనలు చేయడమైనది. ముఖ్యంగా నూతనంగా ఎంపికైన ప్రజాప్రతినిధులతో ఆరోగ్య లక్ష్మి కమిటీలను ఎంపిక చేసి బలోపేతం చేయాలని అంగన్వాడీ కేంద్రాలలో జరుగు ప్రతి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను పిలవాలని అప్పుడే మనం చేస్తున్న కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి వెళ్తాయని ప్రజలందరూ ఉపయోగించుకొనెలా గ్రామ సభలో తెలియపరుస్తారని ముఖ్యంగా ఆరోగ్యలక్ష్మి కమిటీ 11 మంది సభ్యులలో గ్రామ సర్పంచ్ గారు ఉప సర్పంచ్ గారు వార్డ్ మెంబర్స్ సెంటర్కు ఒకరి చొప్పున చైర్మన్ గా ఉంటూ టీచర్ కన్వీనర్ గా ఉంటు, మిగతా తొమ్మిది మంది మెంబర్స్ గా



ఉంటూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ప్రైవేట్ స్కూలుకు పంపకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, గర్భవతులు బాలింతలు కేంద్రంలోనే భోజనం చేయుటకు, అంగన్వాడీ కేంద్రాలకు సరి అయిన సదుపాయాలు కల్పించుటలో పోషకహర పంపిణీ లో పిల్లలు తల్లులు ఫేస్ క్యాప్చర్ల లో, ఆధార్ తీయించుటలో, ఆడపిల్లల మీద జరుగుతున్న అత్యాచారాలు అక్రమ రవాణా, దత్తత, బాల్యవివాహాలు ఆపుటలో 11 మంది సభ్యులు సహాయ సహకారాలు అందియాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ కార్యక్రమాలు, బాలింత తీసుకోవాల్సిన ఆహార ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించినైనది. సుభద్ర, కరుణ, సుజాత టీచర్స్ హాజరైనారు.

# ఆర్ అండ్ బి అధికారులకు వినతి పత్రం ఇచ్చిన నాయకుడు

▸▸నాసిరకంగా ఇప్పలపల్లి, పర్లపల్లి బీటి రోడ్ నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.... ▸▸ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ.

**భూపాలపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండలంలోని ఇప్పలపల్లి నుండి పర్లపల్లి వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటి రోడ్ నాణ్యత లేకుండా, నాసిరకంగా నిర్మిస్తున్నారని, సదరు కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి అనేక ఇబ్బందులు పడి ప్రయాణం చేసిన ప్రయాణికులు నూతన బీటి రోడ్ మంజూరు అయ్యింది, సాఫీ గా ప్రయాణం చేయవచ్చు అని అనుకున్న ప్రయాణికుల ఆశలు అడియాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన బీటి రోడ్ కనీసం ఒక



ఇంచు కూడా తారు పోయకుండా కాంట్రాక్టర్ ఇష్టారీతిన వ్యవహరిస్తూ రోడ్ నిర్మాణం చేస్తున్నారని, పట్టించుకోవలసిన అధికారులు కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నారని, రోడ్ నిర్మాణం ఇలాగే జరిగితే మున్నాళ్ళ ముచ్చటగా రోడ్ మిగిలిపోతుందని,తొందరలోనే గుంతలమయం అవుతుందని,ఇకనైనా అధికారులు స్పందించి ప్రజా ధనం వృధా కాకుండా, నాణ్యతగా బీటి రోడ్ నిర్మాణం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, నియోజకవర్గ ఇంచార్జి శిలపాక హరీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించిన ప్రముఖ సైకాలజిస్ట్

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం తెలంగాణ గురుకుల పాఠశాల బద్దెనపల్లి నేరెళ్ల గర్ల్స్ కస్తూరి బాలికల విద్యాలయలలో. ప్రముఖ సైకాలజిస్ట్. ఖ. పున్నశీ చందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కోటిక్. డ్రగ్స్ పై. ఒత్తిడిని. జయించడం పై విద్యార్థులకు. పరీక్షలలో ఒత్తిడి జయించడం. చదువులపై శ్రద్ధ వహించడం. ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా మానసిక ఒత్తిడికి గురికాకుండా చదువుపై శ్రద్ధ వహిస్తూ చదువులో చురుగ్గా ఉండాలని తెలియజేస్తూ విద్యార్థులు అందరూ ఒత్తిడి. జయించడం. డ్రగ్స్. వినియోగించడంపై. ఎటువంటి అనర్థాలు. ఎదురవుతాయని. మానసిక ఒత్తిడి గురై చదువుపై ఇబ్బందులు ఎదురవుతాయని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థులు చదువులో రాణించాలని ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ కే .పున్నం. చందర్ తెలంగాణ గురుకుల పాఠశాల మరియు తంగళ్ళపల్లి విద్యార్థులకు పరీక్షలపై సానుకూల దృకృతం. డ్రగ్స్ పైన అవగాహన






కల్పించడంతోపాటు డ్రగ్స్ లోని రకాలు వాటి వినియోగం వలన కలుగు దుష్పర్మానాలు. వాటిని ఉపయోగించే. వారికి దూరంగా ఉండాలని పిల్లలకు సూచిస్తూ పరీక్షల పట్ల సానుకూల .దృకత్వత్వం పెంపొందించు.కోవడంతో పరీక్షలలో విజయం సాధించవచ్చని వాటికి సంబంధించి అవసరమైన సలహాలు కౌన్సిలింగ్ ద్వారా మెరుగుపరచు.కోవచ్చని విద్యార్థులకు అన్ని అలవాట్లపై. అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్. బత్తిని రఘు .డ్రగ్స్. రహిత తెలంగాణ కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు ప్రజల విద్యార్థులం మనమందరం సహకరించాలి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు ఇట్టి కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ .కునుకుంట్ల. పున్నశీ.చందర్. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్.బత్తినిరఘు. కానిస్టేబుల్ నరేందర్. హెల్పింగ్ హార్ట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు .అల్వాల ఈశ్వర్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక స్థలము లేక శవాన్ని నీటి గుంతలోనే ఖననం

▸▸శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కేసముద్రం మున్సిపాలిటీలో మారని క్రైస్తవుల దీనస్థితి. ▸▸ప్రత్యేక స్థలములేక శవాన్ని నీటి గుంతలోనే పూడ్చిన దయనీయ పరిస్థితి

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో క్రైస్తవుల దీనస్థితి రోజుకింత ఇంకా దయనీయంగా మారుతోందని మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పెల్లి కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో గొప్పగా కేసముద్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఎన్నో ఏళ్లుగా క్రైస్తవుల సామాజిక అవసరాలు మాత్రం తీరడం






లేదని. మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన సందిరి ఈశ్వర్ నిన్న రాత్రి అకాలంగా చనిపోవడం జరిగిందని. ఆ పార్థివ దేహాన్ని సమాధి చేయడం కొరకు పెద్దయి చెరువు వద్దకు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. క్రైస్తవులకు సమాధుల కొరకు ప్రత్యేక స్థలం లేనందున , పెద్దాయి చెరువు మత్తడి వద్ద త్రోవ పక్కన ఉన్న కొంచెం ఖాళీ స్థలంలో సమాధి చేయడం కొరకు గోయి తీయడం జరిగిందని. ఇంటి వద్ద నుంచి శ్రీహరి పార్థివ దేహాన్ని సమాధి చేయడం కొరకు తీసుకొని వచ్చేసరికి సమాధి నిండా నీళ్లు వచ్చేసాయని గత్యంతరం లేక వేరే చోట స్థలం లేనందున ఆ నీటిలోని సమాధిని చేయడం జరిగిందని తెలిపారు. ఈ దయనీయమైన పరిస్థితిని చూసి అక్కడికి వచ్చిన వార్డు కౌన్సిలర్ , బంధువులు, మిత్రులు, ప్రతి ఒక్కరు కన్నీటి పర్యంతమయ్యారని, కేసముద్రం మండల కేంద్రంలో సమాధుల స్థలం కొరకు క్రైస్తవులు, ఈ ఊరిలోకి వచ్చిన ప్రతి ఎమ్మార్వోలకు మరియు స్థానిక నాయకులకు, జిల్లా కలెక్టర్ కు, ప్రతి ఎమ్మెల్యేకు, చెప్పుకుంటూ వస్తున్నామని. కానీ ఇంతవరకు క్రైస్తవ స్మశాన వాటిక కొరకు స్థలంను కేటాయించి ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇలానే చాలా సార్లు ఇలాగే జరిగాయని. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు నాయకుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోయిన కానీ క్రైస్తవుల దీనస్థితిని అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించిన వారు ఒక్కరు కూడా లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక తహసిల్దార్ , మరియు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కార్యవర్గం, క్రైస్తవుల ఈ దీనస్థితిని సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు చేరవేసి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని క్రైస్తవుల స్మశాన వాటిక కొరకు కేటాయించేలా చూడగలరని విజ్ఞప్తి చేసుకుంటున్నామని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ చొరవ తీసుకొని త్వరగా ఈ మునిసిపాలిటీ కేంద్రంలో క్రైస్తవుల సమస్యలను పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి అన్నారు.

# ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు ఆహ్వానం.

ప్రిన్సిపల్ మేకల రమేష్.

**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో 2026 / 27 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి లో అడ్మిషన్ పొందేందుకు దరఖాస్తులు ఆన్లైన్లో స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు అదే విధంగా ఏడో తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు దరఖాస్తులు ఫిబ్రవరి 28 తో ముగియనున్నందున చిట్యాల




మండల విద్యార్థిని విద్యార్థులు అదేవిధంగా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు పూర్తి వివరాల కోసం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 9885666783 ని సంప్రదించగలరు.

# గోదావరి నదిలో మృతదేహం లభ్యం గుర్తించిన జాలర్లు

**మంగపేట, నేటిధాత్రి:** మండలంలోని కమలాపురం బెల్ట్ కంపెనీ ఇంటెక్ వెల్ గోదావరి నది ప్రవాహంలో మృతదేహం లభించింది. మంగళవారం ఉదయం చేపల వేటకు వెళ్లిన జాలర్లకు గోదావరి నీటిలో బోర్ల పడి తేలుతున్న మృతదేహాన్ని గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చామని జాలరు కృష్ణ తెలిపారు సమాచారం అందిన వెంటనే పోలీసులు గ్రామ పంచాయతీ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని తాళ్లతో బయటికి తీసారు. కమలాపురం రైస్ మిల్ బజారులో నివాసముంటున్న జాన చుక్కమ్మ రెండవ కుమారుడు జాన రవి గా గుర్తించినట్లు రవి బంధువులు తెలిపారు.



# పలువురు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. నర్సంపేట వార్త దినపత్రిక నర్సంపేట ఆర్సీ ఇంచార్జ్ రడం శ్రీనివాస్ గౌడ్ తండ్రి రడం సారయ్య గౌడ్ అనారోగ్యంతో



మరణించగా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలోకి వెళ్లినా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మృతదేహానికి పూలమా నివాళులర్పించారు. శ్రీనివాస్ తో పాటు వారి కుటుంబ సభ్యులు పరమ శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన దండు మల్లమ్మ, బర్వవంతపురం గ్రామానికి చెందిన సకినాల సమ్మయ్య, బొబ్బరోనిపల్లె గ్రామానికి చెందిన అనుముల రాజిరెడ్డి తల్లి అనుముల రాంబాయిలు వివిధ కారణాలతో మృతిచెందగా వారి వారి చిత్రపటాలకు పూలమాలలు చేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. నర్సంపేట మండలం చంద్రయ్యపల్లె గ్రామానికి చెందిన భాషబోయిన రాజమ్మ మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన బర్గెల ఎల్లమ్మ మరణించగా ఆమె మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ ముగ్ధంపురంలో చీకటి భాగ్యవతి భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ కుమార్ గౌడ్, సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్, ఎర్ర ఆదిరెడ్డి, సర్పంచ్ అజ్మీర వస్త్రం, ఉపసర్పంచ్ భాష బోయిన శ్రీను, పరకాల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ గుంజేడు ముసలమ్మ తల్లి సన్నిధిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కొత్తగూడ, నేటిధాత్రి:** తెలంగాణ జాతి పిత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను కొత్తగూడ మండలంలోని శ్రీ గుంజేడు ముసలమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తెలంగాణ ప్రజల కోసం ఆయన నాయకత్వం ఎంతో అవసరమని కోరుకుంటూ నెహ్రూ నాయక్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.?ఆలయ ప్రాంగణంలో పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి, పంపిణీ చేస్తూ పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు.?ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ మాట్లాడుతూ."తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్ గారిదని. ఆయన జన్మదినం సందర్భంగా శ్రీ గుంజేడు ముసలమ్మ తల్లి దీవెనలు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించాం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గరాం సర్పంచ్ బానోత్ యకమ్మ పరమేష్. యూత్ ప్రధాన కార్యదర్శి లెంకలపల్లి శ్రీను. సీనియర్ నాయకులు పసుల గట్టయ్య. కొనకటి సంపత్. జిమిడి శ్రీను. అవుల రమేష్. వార్డ్ మెంబర్ సిరబోయిన వీరన్న. మాలోత్ భద్రు. .గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ వీరన్న బానోత్ రవీందర్. పస్తాం ఎలయ్య. మాలోత్ గణేష్. బండి శివ. బండి రంజిత్. హార్కవత్ విజేందర్. తదితరులు పాలుగోన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆగ్రహం.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్ పట్టణంలో నిన్న ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఆమనగల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ లో గెలిచిన అభ్యర్థి పత్యానాయక్ ని కాంగ్రెస్ బిజెపి కలసి కుట్ర పన్ని కాంగ్రెస్ లో కి తీసుకొని మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహించి పత్యా నాయక్ ఇంటిని ముట్టడించారు దాంతో అధికార పార్టీ నేతలు ఉప్పల వెంకటేష్, ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పాపిశెట్టి రామకృష్ణ పై అక్రమ కేసులు బనయించడం తో అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే పెట్టిన కేసులను ఎత్తివేయాలి లేకపోతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘాలు అనుబంధ సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా బంద్ కు పిలుపునిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం కేసీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన



**వనపర్తి, నేటిధాత్రి:** మాజీ ఎంపీ రావుల మాజీ సి ఎం కే సి ఆర్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎంపీరావుల చంద్రశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మంగపేట, నేటిధాత్రి:** తెలంగాణ జాతిపీత, బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో మంగపేట కస్తూరి బాయ్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు స్వీట్ వృద్ధులకు పంపిణీ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్యశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**హన్మకొండ, నేటిధాత్రి:** వైద్య ఆరోగ్యశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీ మరియు క్యాలెండర్‌ను మంగళవారం హనుమకొండలో ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సునీల్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎ. అప్పయ్య మరియు రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణ ముఖ్య అతిథులుగా పాల్గొని వీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, అధికారుల సమన్వయానికి, సమాచార మార్పిడికి ఇలాంటి డైరీలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి సభ్యులందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్ రాజ్‌తో పాటు డిప్యూటీ ఎంహెచ్‌ఓలు డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ ప్రభుదాస్ పరిపాలన అధికారి కోలా రాజేష్ కుమార్ వి. అశోక్ రెడ్డి, నెహ్రూచంద్, చంద్రశేఖర్, విజయలక్ష్మి, ప్రసన్నకుమార్, అనిల్ కుమార్, మాధవరెడ్డి, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు....

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో మండపల్లి వయోవృద్ధుల ఆశ్రమంలో.

బిఆర్ ఎస్ పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు .

పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో మండల .

సర్పంచుల. ఫోరం అధ్యక్షులు పూర్మాని రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి వృద్ధులకు పండ్లు పంపిణీ



చేయడం జరిగిందని తెలియజేస్తూ కె చంద్రశేఖర రావు గారు మాజీ ముఖ్యమంత్రి. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రాబోయే కాలంలో మళ్ళీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ. వృద్ధుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో. సర్పంచుల. ఫోరంఅధ్యక్షులు. సర్పంచ్ . పూర్మాని రాజశేఖర్ రెడ్డి. సర్పంచులు బాలసాని . పరుశురాములు. నాయిని సాయికృష్ణ.చే న్నవేని.పరశు రాములు. సాగ దేవేందర్.సిలివేరి. చిరంజీవి. ఆత్మకూరిఅనిల్.వేన్నమనేని. రమణారావు. గుగ్గిళ్ళ అంజయ్య. సిలివేరి. నరసయ్య. అవునూరి వెంకట.రాములు. తిరుపతి. ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు

# సింహగర్జనను జయప్రదం చేయండి



**బీసీ సంఘర్షణ సమితి పిలుపు...**

**తిరుపతి, నేటిధాత్రి:** గుంటూరులో జరిగే బీసీ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ బి సి సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో యాదవ భవన్ లో గోడ పత్రిక పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. బీసీల ఐక్యత, ఆత్మగౌరవం,రాజకీయ అధికారం సాధనే లక్ష్యంగా బీసీలపై పార్టీ అధినేత బోరు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'బీసీ సింహగర్జన' బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ సంఘర్షణ సమితి నాయకులు పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన గోడ పత్రికలను అశోక్ సామ్రాట్ యాదవ్ ఆధ్వర్యంలో బిసి సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ సామ్రాట్ యాదవ్ మాట్లాడుతూ,సమాజంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రాజకీయంగా, సామాజికంగా తగిన గుర్తింపు లభించాలన్నదే ఈ సభ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బలహీన వర్గాల ఐక్యతను చాటడం, బీసీలకు రాజ్యాధికారం సాధించడం, వివిధ అంశాల పైన ఈ నెల 22న విజయవాడలో జరిగే బీసీ సింహ గర్జన సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలు, బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. బీసీ కులాలు,కార్మికులు,యువత తమ హక్కుల కోసం గళమెత్తాల్సిన సమయం ఆసన్నమైందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘర్షణ సమితి నాయకులు, రామచంద్ర యాదవ్, వెంకటాద్రి యాదవ్, శ్రీను యాదవ్,ఆర్‌ఆర్ యాదవ్, చెంచు ఐతయ్య యాదవ్,చిరంజీవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** మన తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు, మన ప్రియతమ నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చింత ప్రభాకర్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సర్వాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మ రెడ్డి , డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం ఆనాడు కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధమై ఉద్యమాన్ని నడిపారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసిన మహోన్నతుడు తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి, తన్ను తాను మరిచి, లక్షలాది మంది తెలంగాణ బిడ్డల ఆకాంక్షలను తన భుజాలకెత్తి మోసుకెళ్లిన మహోన్నత నాయకుడు కేసీఆర్ ఆనాడు ప్రారంభించిన తెలంగాణ ఉద్యమం ... కేసీఆర్ గారి కోనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ గారి నాయకత్వంలో అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నామని,కేవలం రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన నాయకుడు కేసీఆర్. సాగునీటి ప్రాజెక్టులు, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి చారిత్రక కార్యక్రమాల ద్వారా తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారు. తెలంగాణ అంటే పేదరికం కాదు, తెలంగాణ అంటే అభివృద్ధి, గౌరవం, ఆత్మవిశ్వాసం అని దేశానికి చాటి చెప్పారు. కేసీఆర్ గారు అలోచించే తెలంగాణకు దిశానిర్దేశం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ... మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ ,జహీరాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ లు ... ప్రవీణ్ జహీ యాకూబ్ , జాకీర్ ,ప్రవంతి రవికిరణ్ ,అన్వర్ అశోక్ పేరి ,జాహేద్ ,సుజిత విశ్వేశ్వర్ ,పర్వీన్ బేగం అబ్బుల్లా ,పెద్ద భాయ్ మహిపాల్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈనెల 19న ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



**ప్రతీ హిందువు విగ్రహావిస్కరణకు హాజరు కావాలి.**
**శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల వినయ్ రెడ్డి**

**నర్సంపేట, నేటిధాత్రి:** హిందువుల ఆరాధ్య దేవుడు పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ ఈనెల 19న నర్సంపేట పట్టణంలో జరగనున్నట్లు శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల వినయ్ రెడ్డి తెలిపారు. నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి ఓరుగల్లు కళాతోరణం వద్ద శ్రీరామ్ దళ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్లను వినయ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు కుక్కల అరవింద రైస్ మిల్లు సమీపంలో ఈనెల 19 నా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వరంగల్ రోడ్డు ఓరుగల్లు కళాతోరణం నుండి మహబూబాబాద్ రోడ్డు విగ్రహ ఆవిష్కరణ వరకు సుమారు 5000 మందితో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కోసం నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సిద్ధులు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీరామ్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు నంద్యాల వినయ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలిపాక విజయ్, ఊరుగొండ శివ, శ్రీనివాస్, మల్లారెడ్డి,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు..





**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలో పలు గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్. పుట్టినరోజు వేడుకలను. కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కొరకు పోరాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసినా కూడా ఎవరితో కానిది మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీ రామారావు దీక్షతో దిగివచ్చిన ఆనాటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ కావాలని ప్రత్యేక రాష్ట్రం కావాలని ఉద్యమం చేపట్టి అనేకఆటుపాట్లు ఎదుర్కొంటూ ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్ర రావడానికి ఉ ద్యమంతో ఊపిరి.పోసి అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని అటువంటి మహాత్ముని పుట్టినరోజు వేడుకలు తంగళ్ళపల్లి మండలంలో పలు గ్రామాల్లో జరుపుకోవడం జరిగిందని ఇకముందు కూడా మన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతోచల్లగా ఉండి ఇంకా దేశంలో ఎన్నో అత్యున్నత పదవులు పొందాలని ఆశిస్తూ మళ్ళీ మరొకసారి రాబోయే ఎన్నికలలో మన బిఆర్ఎస్ పార్టీ తరపున మన అధినేత చంద్రశేఖర్ రావే ముఖ్యమంత్రి అవుతారని అలాగే తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా తెలియజేశారు. తంగళ్ళపల్లి మండలంలో కస్బేకట్కూరు. జిల్లెల్ల. నేరెళ్ల. గ్రామాలతో. పాటు తంగళ్ళపల్లి మండలంలో ప్రతి గ్రామంలో. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉద్యమకర్త తెలంగాణ తెచ్చిన మహనీయుడు నాయకుడు కేసీఆర్ అని అతని పుట్టినరోజు వేడుకలు మండలంలోమా అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలంలోని గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ కు సన్మానం



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో 25వ వార్డుకు చెందిన స్నేహ ఎస్ఎల్ఎఫ్ పరిధిలోని 23 సంఘాల సభ్యులు శాలువాలతో మా నుంచి పుష్పగుచ్చాలు అందజేశారు. సన్మాన కార్యక్రమంలో స్నేహ ఎస్ఎల్ఎఫ్ సంఘాల సభ్యులు,ఈసి, ఓబీ సభ్యులు పాల్గొన్నారు.

# గోదావరి ఇసుక ఆపండి.



**బెల్లంపల్లి, నేటిధాత్రి:** బెల్లంపల్లి నియోజకవర్గం గోదావరి నుండి ఇసుక సరఫరా చేయడం ద్వారా భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాపీ కార్మిక రెండవ సంఘం అధ్యక్షులు బాణయ్య అన్నారు. మంగళవారం బెల్లంపల్లి కాంట చౌరస్తా వద్ద కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. గోదావరి ఇసుక మందం ఉండడం ద్వారా జల్లెడ పడితే తక్కువ ఇసుక వచ్చి కూలీలకు పని దొరకడం లేదని వాపోయారు. ఖర్జీ నుండి ఇసుక సరఫరా అయ్యేలా చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

# విశ్వకర్మ ఆలయంలో ప్రతి ఆదివారం అన్నదానం



**మూడుచింతలపల్లి నూతన చైర్మన్ ని కలిసిన కమిటీ సభ్యులు**

**మేడ్చల్, నేటిధాత్రి:** విశ్వకర్మ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మూడు చింతలపల్లి మునిసిపల్ నూతన చైర్మన్ జాము రవి అన్నారు. మూడు చింతలపల్లి పట్టణంలోని విశ్వకర్మ ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ శేఖర్ మాలయంలో ప్రతి ఆదివారం అన్నదానం చేస్తానన్నారు. ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు మహంకాళి జహంగీర్ చారీ, ఉపాధ్యక్షుడు బంగారు వేంకణేష్ చారి, కోశాదికారి మహంకాళి బిక్షపతి చారీ, కార్యదర్శి రాళ్లబండి సంతోష్ చారి, మహంకాళి అంజతీయులు చారి, నర్సింహ్మా చారి, బిక్షపతి చారి సభ్యులు తిరుమలాచారి, శ్రీనువాస్ చారి, రాము, శ్రీనివాస్ చారీ, నాగేష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి గుడి స్థలాన్ని పరిశీలించిన తహసిల్దార్

**నడికూడ, నేటిధాత్రి:**

నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో పోచమ్మ తల్లి గుడి చుట్టూ ఉన్న స్థలాన్ని పరిశీలించిన తాహసిల్దార్ రాణి. ఈ సందర్భంగా ఉన్నత అధికారులకు పలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది,స్థలం కబ్జా కు గురి కావడం పట్ల గ్రామస్తులు విషయం తెలుపగానే వెంటనే స్పందించిన తహశీల్దార్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు,త్వరలోనే గుడి ప్రాంగణం లో ఉన్న పూర్తి స్థల వివరాలు తెపించుకొని సర్వే నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. గుడి కి కావలసిన స్థలాన్ని త్వరలో నే హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు, వాటికీ కావాల్సిన భూమి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం



లో గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి,జిపివొ తిరుపతి రాజ్,గ్రామ పెద్దలు,పోచమ్మ గుడి నిర్మాణ కమిటీ సభ్యులు చింతి రెడ్డి రాజి రెడ్డి,బండ్ల వేణు,ఉట్ల మల్లారెడ్డి,మాదాసు శ్రీను, రాజోజు సుదర్శన్,అలుగోజు ఉమాచారి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య,ఉపాధ్యక్షులు పరమండ్ల మహేందర్,వార్డ్ సభ్యులు బుస్సా తిరుపతి, గూడూరు నాగరాజు,కారోబార్ రమేష్,మేస్త్రి తిరుపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ 72 వ జన్మదిన వేడుకలు.



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిస్థానిక అంబేద్కర్ సెంటర్ వద్దపాలిటీ పరిధి లో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసీఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో వీరు నాయక్ ,సీనియర్ నాయకులు,తాజా కౌన్సిలర్లు, కలిసి కేక్ కట్ చేసి టపాకాయలు కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. అభివృద్ధి అంటేనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలన కేసీఆర్ అందించాలని కొనియాడారు. కార్యకర్తలు ఏ ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు కేసీఆర్ చేసిన అభివృద్ధి మార్వాలేదని కెసిఆర్ ని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు వీరు నాయక్,టౌన్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్గం,వెంకటేశ్వర్లు యాదవ్,మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్,నాలుగో వార్డ్ కౌన్సిలర్ దూడపాక కృష్ణ, మాజీ జెడ్పిసి రావుల శ్రీనాథ్,మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ మండల అధ్యక్షులు జాటోతు హరీష్ నాయక్,రవీందర్ గౌడ్, రవీందర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు,అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు నల్ల కిరణ్,మాజీ సర్పంచ్ సేవేందర్, భాను,దేవేందర్, బానోతు తారా సింగ్, గొట్టం సుభాష్,అంగోత్ రమేష్, జనగాల కొమరవెల్లి, కుర్ర భరత్,బోడా రాజు కుమార్, బానోత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షకేంద్రంను తనిఖీ చేసి వాటి వివరాలు అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్. మండల కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం కేవీ లో. .సి.బి.ఎస్.ఈ.విధానంలో పదవ తరగతి పరీక్షలు కొనసాగుతుండగా. రాజన్న సిరిసిల్ల .జిల్లా అదనపు.కలెక్టర్ గడ్డం నగేష్ ఆధ్వర్యంలో కేంద్రీయ విద్యా సి విధానంలో .10.వ. తరగతి పరీక్షల జరుగుతున్న విధానాన్ని .పరిశీనాలో భాగంగా .మ్యాథ్స్ .పరీక్ష నిర్వహించగా. అదనపు కలెక్టర్ వెళ్లి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి. పరీక్షల సందర్భంగా తీసుకుంటున్న. చర్యల.గురించి.



తెలుసుకొని పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి ఇబ్బందులు .కలగకుండా పరీక్షలు .సజావుగా .జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇట్టి పరిశీలన కార్యక్రమంలో. కేంద్ర విద్యాలయం .ప్రిన్సిపాల్ శేష ప్రసాద్. తంగళ్ళపల్లి ఎమ్మార్వో. విజయ ప్రకాష్ రావు. సంబంధిత అధికారులు. ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని అభినందించిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్..

**తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి**

**పటాన్‌చెరువు, నేటిధాత్రి:** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం పట్ల తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని అభినందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు వారి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి బృందం ఎర్రవల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో కెసిఆర్ ని కలిసి జన్మదిన



శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీయేనని.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**శాయంపేట,నేటిధాత్రి:**బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు శాయం పేట మండలంలోని కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు గండ్ర దంపతుల ఆదేశాల అనుసారం బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు మారపల్లి మోహన్ ఉప సర్పంచ్ సుమన్ ఆధ్వర్యంలో కేకు కోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధించటంతో పాటు తెలం గాణ రూపు రేఖలను మార్చే సిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందన్నారు తెలంగాణకు మార్గదర్శి జాతిపిత కెసిఆర్ అని ఆయనను అభివర్ణించారు తెలంగాణ ఉన్నంత కాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాలు కేసీఆర్ ప్రభుత్వంలోనే లబ్ది పొందారు కేసీఆర్ ఉద్యమాల తెలంగాణను 10 ఏళ్లలో ఉజ్వల తెలంగాణగా మార్చి దేశానికి తలమానికంగా నిలి పిన ధీరుడు కేసీఆర్. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరె న్నో జరుపుకోవాలని కోరు కుంటూ రానున్న రోజులలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉ ంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హను మకొండ జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి గణేష్ సీనియర్ నాయకులు కోల మచ్చయ్య రంగు మహేందర్ దైనంపల్లి కరుణ్ బాబు మారపల్లి ప్రభాకర్ ఎండి రాజ్ మహమ్మద్ మెరుగొత్తి కరుణాకర్ వార్డు సభ్యులు ఉప్పు రాజు ముంజల నందిని నాగరాజు, తల్ల ప్రవీణకిసాయి దైనంపల్లి అరుంధతి రాజు సుమన్ దైనంపల్లి సామల నాగరాజు పాల్గొన్నారు

# సద్గురు సేవలాల్ మహరాజ్ సేవలు మరువలేనివి

**బంజారా జాతి ఐక్యం కోసం వివిధ రాష్ట్రాల్లో పర్యటన**
**జగదాంబ సేనా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర యాకుబ్ మహరాజ్**
**ఘనంగా సేవలాల్ మహరాజ్ 287 వ జయంతి వేడుకలు**
**వందలాదిగా హాజరైజన గిరిజనులు.**





**నర్సంపేట,నేటిధాత్రి:**బంజారా జాతి గిరిజనుల కోసం గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సేవలాల్ మహరాజ్ చేసిన సేవలు మరువలేనివని జగదాంబ సేనా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర యాకుబ్ మహరాజ్ అన్నారు.సద్గురు సేవలాల్ మహరాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామ పంచాయతీ శివారు లక్ష్మీతండాలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే వారి కుల దైవం భోగ్ బండారో వేడుక సాంప్రదాయ పద్ధతిలో వైభవంగా నిర్వహించారు.జగదాంబ సేనా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర యాకుబ్ మహరాజ్‌తో పాటు కుటుంబ



సభ్యులు,ఆయా గ్రామాల గిరిజనులు వారి సాంప్రదాయ దుస్తుల అలంకరణతో ఆ గ్రామం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకున్నది.బంజారా సమాజ ఆరాధ్య దైవం సద్గురు సేవలాల్ మహరాజ్ విగ్రహానికి వివిధ రకాల పంచామృత అభిషేకాలు ఘనంగా చేపట్టారు.భోగ్ బండారో వేడుక నేపథ్యంలో అజ్మీర యాకుబ్ మహరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.నెయ్యితో చేపట్టిన ప్రత్యేక పూజలో అగ్నిజ్వాలలు ఒక్కసారిగా బారీ ఎత్తున వెలువడంతో సాక్షాత్తు వారి దేవతలు నిజస్వరూపం కనిపించిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బంజారా కులదైవాలు,సద్గురు సేవలాల్ మహరాజ్ నామస్మరణతో లక్ష్మీతండా మారుమ్రోగింది.బంజారా మహిళలు వారి సాంప్రదాయ వేషధారణతో పలు ఆధ్యాత్మిక భజనలు చేస్తూ నృత్యాలు చేపట్టారు.ఈ సందర్భంగా జగదాంబ సేనా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర యాకుబ్ మహరాజ్ మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవం సద్గురు సేవలాల్ మహరాజ్ బోధనలు సమాజంలో ఐక్యత,సేవాభావాలు,నీతి నియమాలు పెంపొందించాయని పేర్కొన్నారు.ప్రస్తుత ఆధునిక సాంకేతిక వలన బంజారా సంప్రదాయాలు రోజురోజుకు వెనకపడుతున్నాయని,కొందరు సాంప్రాయాలను వదిలేసి ఇతర మతాలను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బంజారా జాతి ఆవిర్భావ ప్రాంతాలైన మహారాష్ట్ర,రాజస్తాన్,కర్ణాటక రాష్ట్రాలలో పర్యటనలు చేస్తూ జాతి విశిష్టత ప్రాముఖ్యత తెలుసుకుంటున్నట్లు అజ్మీర యాకుబ్ మహరాజ్ వివరించారు.ఈ నేపథ్యంలో గిరిజన బంజారా జాతి గొప్పతనాన్ని తెలంగాణ రాష్ట్రంలో తెలియపరచడానికి,ఐక్యత పెంపొందించడానికి రాష్ట్ర స్థాయిలో మహా సభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.బంజారా జాతి సంప్రదాయాల వలన అనేక అద్భుతమైన ఆధ్యాత్మికత కలిగివున్నది అన్నారు.బంజారాలను సన్మార్గంలో నడిపిస్తూ అహింస అహింస సిద్ధాంతాలను ప్రబోధించడమే లక్ష్యమని జగదాంబ సేనా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర యాకుబ్ మహరాజ్ స్పష్టం చేశారు.అనంతరం అన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, అజ్మీర తుల్చ నాయక్,భాస్కర్ నాయక్,మంజుల, అనిల్ నాయక్,వివిధ గ్రామాల ప్రజలు,భక్తులు హాజరయ్యారు.

# కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం




**జహీరాబాద్,నేటిధాత్రి:**దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 3వ రోజైనా సోమవారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 4 గంటలకు స్వామి వారికి మేల్కొలుపు సేవ, సుప్రభాత సేవ, రుద్రాభిషేకం నిర్వహించారు.అనంతరం మహా మంగళహారతి విశేష పూజల అనంతరం మంగళ వాయిద్యాల, పురంతుల దండకాలు మధ్య పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను పల్లకిలో తీసుకెళ్లి వైదిక క్రతువులు, శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ సకల దేవతలను ఆహ్వానించి అగ్నిదేవునికి పూజలు నిర్వహించి అగ్నిగుండ ప్రవేశాన్ని ప్రారంభించారు.అనంతరం భారీగా తరలివచ్చిన భక్తులు “ఓం నమః శివాయ.. హర హర మహాదేవ” అనుకుంటూ అగ్నిగుండ ప్రవేశం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా ఈరోజు సాయంత్రం 5 గంటలకు పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం, స్వామి వారి రథోత్సవ కార్యక్రమానికి దేవాలయ ధర్మాదాయ శాఖ, పోలీసు వారు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా కేతకిని దర్శించుకున్న గ్రామ కార్యదర్శి



**జహీరాబాద్,నేతిధాత్రి:**మహా శివరాత్రి సందర్భంగా, ఝరాసంగం గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరన్న పటేల్, తన బంధువులు, స్నేహితులు కార్యదర్శులతో కలిసి, సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని ప్రసిద్ధ చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామిని అధికారులతో కలిసి దర్శించుకున్నారు.హౌఈ పవిత్ర స్థలంలోని జలాశయాల అమృత గుండంలో వారు స్నానాలు చేసి, స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.హౌమహా శివరాత్రికి భక్తులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ, వివిధ గ్రామాల కార్యదర్శులు ప్రత్యేక విధుల్లో పాల్గొని, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సహాయంతో ఆలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడంలో, జాతర పరిసరాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవడంలో, సంగమేశ్వర స్వామి ఆలయం అమృత గుండం పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 19 నుండి 49 వ బ్రహ్మోత్సవములు



**వనపర్తి,నేటిధాత్రి:**వనపర్తి జిల్లా కేంద్రం 33 వ వార్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో 49వ బ్రహ్మోత్సవములు ప్రత్యేక పూజలు హోమాలు 22న శ్రీవారి కల్యాణోత్సవం 23న ఉదయం హోమం పూర్ణాహుతి సాయంత్రం రథోత్సవం 24న హోమం మహా పూర్ణాహుతి చక్రతీర్థం సాయంత్రం పుష్పయాయాగం ప్రత్యేక పూజలు ఉ ంటాయని ఆలయ చైర్మన్ వ్యవస్థాపక ధర్మకర్త అయ్యలూరి రఘునాథం చార్యులు ఆలయ ఈ వో ఎన్ ఆంజనేయులు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందం సభ్యులు అంగడి నరేందర్ దొంత నందు ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు 49వ బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రలు కావాలని వారు కోరారుజ

# బోడగమ్మలో యేసుక్రీస్తు రక్షణ సువార్త మహాసభలు




**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండలం బోడగమ్మ (బోరేగావ్) గ్రామంలో ఫిబ్రవరి 18 నుంచి 20 వరకు మూడు రోజుల పాటు యేసుక్రీస్తు రక్షణ సువార్త మహాసభలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బోరేగావ్ క్రైస్తవ సహోదరుల ఆధ్వర్యంలో జరిగే ఈ 11వ వార్షిక మహాసభలు 40 రోజుల సంపూర్ణ ఉపవాస ప్రార్థనల ముగింపు సందర్భంగా ఆత్మల రక్షణార్థం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి దైవ సందేశాలు ఉ ంటాయి. ఏలూరు జిల్లా పెదలంక హోలీ చర్చి దైవజనులు కె. జాన్ మంగాచార్యులు, హైదరాబాద్ రాజా ఫెయిత్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రాజా హేబెల్, హైదరాబాద్ బ్రిమ్–ట్రూ వర్డ్ సెంటర్ దైవజనులు కె.ఆర్. జాన్ ముఖ్య వక్తలుగా పాల్గొంటారు. బ్రదర్ కె. ప్రశాంత్, సిస్టర్ ఝాన్సీరాణి ఆధ్వర్యంలో జరిగే ఈ సభలకు గ్రామ విశ్వాసులు, పెద్దలు, యువజన సంఘం సభ్యులను ఆహ్వానించారు. భక్తుల కోసం ప్రేమవిందు భోజన సదుపాయం కల్పించనున్నారు

# శాయంపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మళ్లీ కెసిఆర్ రావాలి**



**శాయంపేట, నేటిధాత్రి:**బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు శాయం పేట మండలంలోని కూడలి వద్ద ఘనంగా నిర్వ హించారు గండ్ర దంపతుల ఆదేశాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆధ్వ ర్యంలో కేకు కోశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ తెలం గాణ సాధించటంతో పాటు



తెలంగాణ రూపు రేఖలను మార్చేసిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందన్నారు తెలంగా ణకు మార్గదర్శి జాతిపిత కెసిఆర్ అని ఆయనను అభివర్ణించారు తెలంగాణ ఉన్నంత కాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాలు కేసీఆర్ ప్రభు త్వంలోనే లబ్ధిపొందారు కేసీఆర్ ఉద్యమాల తెలం గాణను 10 ఏళ్లలో ఉజ్వల



తెలంగాణగా మార్చి దేశానికి తలమానికంగా నిలిపిన ధీరుడు కేసీఆర్. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరె న్నో జరుపుకోవాలని కోరు కుంటూ రానున్న రోజులలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటుందని అన్నారు.మళ్లీ కేసీఆరే రావాలితెలంగాణ ప్రజానీకానికి అసలైన ధీమా సమర్థ నాయకత్వానికి చిరునా మా....కెసిఆర్అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్, యూత్ అధ్యక్షులు మారపల్లిమోహ న్, కర్ర ఆదిరెడ్డి, రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, మారపల్లినందం, గ్రామశాఖఅధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, గాదె రాజేందర్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, పసుల ప్రవీణ్ కుమార్, సవాసి రమేష్, రాంపురి సంజీవ రావు, నిట్టే చిలకయ్య, దూది పాల తిరుపతిరెడ్డి, సూరం మాధవరెడ్డి, బత్తిని తిరుపతి, పెండెం శ్రీనివాస్, రాంపురి సతీష్, రాంపురి వినయ్, మైళ ఐలయ్య, రమణారెడ్డి పోతు, కొముల శివ, దైనంపల్లి కరుణ్ బాబు,జంగా సమ్మ య్య, బండనారాయణరెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, పల్లెబోయిన రామరాజు, జిన్నా రాజేందర్, కొమ్మరాజు ప్రశాంత్ పెంబర్తి వినయ్, ఎస్.కె గౌస్, వైద్యుల సాంబరెడ్డి, కుతాటి రమేష్, రంగు మహేందర్, రాజ్ మహ్మద్, పొడిశెట్టిగణేష్, నాగరాజు, మారేపల్లి ప్రభాకర్, చెన్నబోయిన అజయ్, బొమ్మ కంటి సాంబయ్య, భూషబో యిన సురేష్, బత్తిని నరేష్, గుండా మురళి, శివ, బొమ్మ కంటి రాజు, బొమ్మ కంటి శ్రీకాంత్, నిశాఖర్ తుడుం రాజు, గజ్జి రాజు, గజ్జి రమేష్, రామరాజు, పోతుగంటి సుభా ష్, బండ రజనీకర్ రెడ్డి, గంగుల ఇంద్రసేనారెడ్డి, కోడిమల మహేందర్, రాంపురి వినయ్, గోగుల చందర్, గడ్డే రమేష్, ఇటుకాల పాపారావు, ముగ్ధం పాషా, బెజ్జంకి లింగ మూర్తి, కొమ్ముల నాని, మోకిడి మహేందర్, గండి రాజయ్య,దూదిపాల జోగి రెడ్డి, అరిగిల్ల ప్రసాద్, ఉదరి మహేష్ , మోతే సమ్మయ్య, దూదిపాల కొమరారెడ్డి, కొమ్ముల సంతోష్, దూదిపాల రాజిరెడ్డి, వైద్యుల తిరుపతి రెడ్డి, అశోక్, ఇమ్మడిశెట్టి రవీం దర్, కోగిలసదానందం, కోగిల రవికిరణ్ పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ సోమవారం నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ఆలయ పూజారి చంద్రశేఖర్ శర్మ మాధవి రమేష్ ను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాం మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ ను శాలువతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత మార్కెట్ యార్డులో ఆర్యవైశ్య సంఘానికి చెందిన ఖాళీ స్థలం ఉన్నదని స్థలంలో నిర్మాణం చేయుటకు ప్రభుత్వంచే నిధులు ఇప్పించుటకు కృషి చేయాలని నూతన చైర్మన్ మాధవి రమేష్ దృష్టికి తెచ్చారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయానికి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ధైర్యంగా ఏ ఎన్నికలు వచ్చినా పోటీలోఉండాలని పిలుపునిచ్చారు వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైనందుకు మాధవి రమేష్ ని అభినందించారు . వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా ఆర్యవైశ్య మహిళ మాధవి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు జిల్లా ఆర్య వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పూరి బాలరాజు అధ్యక్షులు ఇటుకూరు బుచ్చయ్య శెట్టి మారం బాలేశ్వర శెట్టి సంబు వెంకటేశ్వర్లు ఏపూరి శ్రీనివాసులు కోట్రరామకృష్ణ చవ్వపండరయ్య తాడిపర్తి శేషయ్య కటకం సుధాకర్ నరహరి నరేష్ శ్రీరాములు కె బి శ్రీనివాసులు పూరి పాండు కండే జ్యోతిబాబు మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు శ్రీమతి కలకొండ భాగ్యలక్ష్మి పట్టణ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జరుపుకున్న కేసీఆర్ జన్మదిన వేడుకలు



**జహీరాబాద్,నేటిధాత్రి:**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిఈ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు వేడుకలు ఝరాసంగం మండల కేంద్రంలో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు.జన్మదిన సందర్భంగా కేతకి సంగమేశ్వర స్వామివారి



ఆలయంలో ప్రత్యేక పూజలు పాలాభిషేకం చేయించారు ఇటీ కార్యక్రమంలో నూతన సర్పంచ్ వినోద బాలరాజ్ మాజీ ఎంపీపీ సంగమేశ్వర్ పటేల్ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ టౌన్ ప్రెసిడెంట్ ఎజాస్ బాబా దేవస్థాన మాజీ చైర్మన్ గౌడ్ సోహెల్ నాగన్న పటేల్ శీను పటేల్ సజ్జన్ నాగేశ్వర్ పరమేశ్వర్ ఈరన్న పటేల్ బస్వరాజ్ పటేల్ శ్రీను కొల్లూరు బస్వరాజ్ ఉల్లాస్ వెంకట్ రెడ్డి దత్త రెడ్డి మాణిక్ తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్ర ముఖ్యమంత్రివ కె.సి.ఆర్ 72వ జన్మదిన వేడుకలలో బీ ఆర్ ఎస్ నేతలు



**వనపర్తి ,నేటిధాత్రి:** పట్టణపట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో కె.సి.ఆర్ 72 వ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి ఘన శీ గా జరుపుకున్నారుఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ కె.సి.ఆర్ పాలననే తెలంగాణకు శ్రీరామ రక్ష అని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి కౌన్సిలర్స్ మురళీ సాగర్,శ్రీకర్ గౌడ్,మాజీ జెడ్.పి.టి.సి రఘుపతి రెడ్డి,జాత్రు నాయక్,హేమంత్
ముదిరాజ్,సునీల్వాల్మీకి,సయ్యద్.జమీల్,నందిమల్ల.రమేష్,సూర్యవంశం .గిరి,జె.శ్రీనివాసులు,జోహెబ్ హుస్సేన్,బండారు.కృష్ణ,డాక్టర్.డ్యానియల్ చిట్యాల.రాము,నీలస్వామిక్రాంతి కుమార్,మహేశ్వర్ రెడ్డి, వెంకట్ సాగర్, హారీఫ్,గంధం.వివిజయ్ ఆర్యవైశ్యడు వజ్రాలసాయిబాబాపార్థసారథి గౌడ్,లోకాజీ,ఖాదర్మ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి ,నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ 72వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్ని కేక్ కట్ చేసి,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులుఅదే విదంగా భూపాలపల్లి మున్సిపాలిటీలోని 16వ వార్డు కౌన్సిలర్ జ్యోతుల మంజుల వేంకటేశ్వర్లు ఇచ్చిన మాట ప్రకారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఒక్క సంవత్సరం ఉచితంగా డిష్ కనెక్షన్ అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ప్రజల ఆకాంక్ష ఇది న్యాయ సమర్థమైంది ధర్మమైనటువంటి కోరిక తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడమేనని, సబండ వర్గాలను ఏకతాటిపై తీసుకువచ్చి రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా,నేడు ప్రతిపక్ష నాయకుడిగా మన నాయకుడు కొనసాగుతున్న విషయం మన అందరికి తెలుసు.చాలా మంది నాయకులు వస్తుంటారు కానీ అందరికంటే భిన్నంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ప్రజల యొక్క హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిన వ్యక్తి కేసీఆర్ ముఖ్యంగా మన ఇంట్లో ఆడపిల్లలు నీళ్ల కొరకు సుదూర ప్రాంతాలకు పోయి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉండకూడదు అని ప్రతి ఇంటిలో స్వచ్ఛమైనటువంటి గోదావరి, కృష్ణా జలాలు ఇవ్వాలనే సంకల్పంతోటి చేపట్టినటువంటి కార్యక్రమమే మిషన్ భగీరథ కార్యక్రమం.నేడు హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్దిఈరోజు మన రాష్ట్రానికి చెందిన వాళ్లే కాదు భారతదేశం నుంచి వచ్చిన అనేక మంది వ్యక్తులు ఇక్కడ ఉద్యోగ ఉపాధి రంగాల్లో ఉపాధి పొందుతూ స్థిరపడ్డారు.హైదరాబాద్ నగరం ఈరోజు బాగా అభివృద్ధి చెందుతున్నటువంటి నగరాలతో పోటీపడే స్థాయికి వచ్చింది.అంతేకాదు ముఖ్యంగా రైతుల గురించి చాలా రాజకీయ పార్టీలు మాటలు చెప్పినయి కానీ ఎవరు కూడా చేయని విధంగా మొట్టమొదటిసారిగా రైతు నాయకుడిగా ఉన్నటువంటి కేసీఆర్ గారు ఏ నాయకుడు విన్నవించకుండానే,ఆయనే ఒక్క రైతుగా అలోచించి ఎకరానికి పదివేల రూపాయల రైతుబంధు ఇచ్చి రైతుల పాలిట రైతు బాంధవుడయ్యాడు.వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రెండు వేల పెన్షన్ ఇచ్చి పెద్దకొడుకు అయ్యాడు.ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ రూ. 100016/-ఇచ్చి మేనమామ అయిండు. చరిత్రలో నిలిచిపోయే పరిపాలన చేసి ప్రజల మనస్సు గెలుచుకున్న కేసీఆర్ కి ఆ భగవంతుడు మంచి ఆరోగ్యం ఇవ్వాలని, ఆయన పరిపాలనలో తెలంగాణ ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుతూ వారికీ భూపాలపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు ప్రజల తరుపున శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అదనపు కలెక్టర్కు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకై వినతిపత్రం

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.**



**డ్రైవ్,నేటిధాత్రి:** టేకుమట్ల మండల కేంద్రం మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల రైతులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి అగ్ని మాపక కేంద్రం ఈ మూడు మండలాలకు చేరుకోవడం ఆలస్యం అవుతుందని, తద్వారా ధన, ప్రాణ నష్టం సంభవిస్తుందనిఅన్నారు. నిన్నటి రోజున రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన రైతు గడ్డి కట్టలకు నిప్పు అంటుకోగా భూపాలపల్లి నుండి అగ్ని మాపక కేంద్రం గ్రామానికి చేరుకునే సరికే అవి అగ్నికి ఆహతి అయ్యాయాని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి టేకుమట్ల మండలంలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేస్తే టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు సౌకర్యం వంతంగా ఉంటుందని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంబాల అశ్వథామ తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్

**అభివృద్ధి దిశగా పంచాయతీలో పనులు**
**కరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,, నేటిధాత్రి.**



**భద్రాద్రి ,కొత్తగూడెం:** జిల్లా కరకగూడెం మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా మోతే గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ఆవరణలో భక్తుల సౌకర్యం మరియు ప్రజల మంచినీటి అవసరాల నిమిత్తం హ్యాండ్ బోర్ అవసరం ఉందని సర్పంచ్ దృష్టికి తీసుకొని రాగా స్పందించి పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సంబంధించిన అధికారులు ఎంపీడీవో మరియు ఎంపీవోతో మాట్లాడి వారి సహకారంతో ఎంపీపీ నిధులలో మంజూరు చేయించి ఈరోజు పూజా కార్యక్రమం నిర్వహించి నూతన బోర్ పనులను ప్రారంభించిన సర్పంచ్ సుజాత పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్యాలమ్మ గుడి వద్దకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి సౌకర్యం కోసం అలాగే గ్రామ ప్రజలకు కూడా త్రాగునీటికి ఈ బోర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అక్కిరెడ్డి నిర్మల, సిపిఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు, ఎల్లి సోమిరెడ్డి, బుడగ వెంకన్న, అక్కిరెడ్డి మల్లారెడ్డి, రాజేందర్, మోతే గ్రామస్తులు పెద్దలు పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు


# వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్ కలిసిన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్



**వనపర్తి ,నేటిధాత్రి:** వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్ వైస్ చైర్మన్ మధు గౌడ్ కౌన్సిలర్ దీ.రమాదేవి ని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాష వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడిదొడ్డి మాధవి రమేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు ఈమేరకు మాధవి రమేష్ ను గెలిపించి నందుకు 33 వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు వనపర్తి పట్టణంలోని పలు ప్రజా సమస్యల గురించి చైర్మన్ తో చర్చించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా వార్డులల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరతను, ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష. మాట్లాడుతూవనపర్తి పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం కృషి చేయాలి మిగిలిన రోడ్ల విస్తరణ. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించేలా చూడాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జన సమితి సహకారాన్ని అందిస్తుందిఅని ఆయన పేర్కొన్నారు.స్పందించిన చైర్మన్ మిడి దొడ్డి మాధవి రమేష్ , పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కౌన్సిల్ కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారని తెలిపారుఈ కార్యక్రమంలో పాల్గొన్న, మటరీచి సంఘం జిల్లా ప్రెసిడెంట్ అయింధ్యాల శంకర్ బాబు రతన్ నాయక్ బాలకృష్ణ ఆర్యవైశ్య డు బండల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ వేదికపై భారత పతాకం రెపరెపలు

**అబుదాబిలో ఓపెన్ మాస్టర్స్ క్రీడల్లో రెండు బంగారు పతకాలు....3000 మీటర్లు, 1500 మీటర్ల పరుగుల్లో సత్తా చాటిన డాక్టర్ కొలన్ జగజ్జీవన్ రెడ్డి**




**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:** ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న ప్రతిష్ఠాత్మక క్రీడా పోటీల్లో నిలబడటం ఒక్కటే పెద్ద సవాలు కాగా, అందులోనే రెండు విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించడం అరుదైన ఘనతగా నిలుస్తోంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబిలో ఎమిరేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ మాస్టర్స్ గేమ్స్--2026లో భారతదేశానికి చెందిన అంతర్జాతీయ అథ్లెట్ డాక్టర్ కొలన్ జగజ్జీవన్ రెడ్డి 3000 మీటర్లు, 1500 మీటర్ల పరుగుపందాల్లో మొదటి స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. ఫిబ్రవరి 6న ప్రారంభమైన ఈ క్రీడా మహోత్సవంలో 148 దేశాలకు చెందిన సుమారు 27 వేల మంది క్రీడాకారులు పాల్గొనగా, తీవ్ర పోటీ మధ్య ఆయన ప్రదర్శించిన పట్టుదల, స్థైర్యం ప్రత్యేకంగా నిలిచింది.్న గత విజయాల జాడలోనే కొత్త రికార్డు: ఇప్పటికే 2024లో అమెరికాలో జరిగిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన ఆయన, అదే ఆత్మవిశ్వాసంతో అబుదాబి వేదికపై మరోసారి ప్రతిభ చాటుతూ దేశానికి కీర్తి తీసుకువచ్చారు.్న దేశ గౌరవమే లక్ష్యం: భారత పతాకం ఎగురవేయడం ప్రతి క్రీడాకారుడి కల కాగా, స్వర్ణ పతకాలతో దేశానికి గౌరవం తేవడం గర్వకారణమని డాక్టర్ జగజ్జీవన్ రెడ్డి పేర్కొన్నారు; రాబోయే రోజుల్లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి దేశ ప్రతిష్ఠను మరింత పెంచాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**రాదన్న తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన కారణజన్ముడు కేసీఆర్ .**
**10 ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షం...రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ విధ్వంసం.**



**నల్లబెల్లి,నేటిధాత్రి:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి ఉత్సాహభరిత వాతావరణంలో భారీ బాణాసంచా పేల్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ముఖ్య అతిథిగా హాజరై భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్ది స్వప్న మాట్లాడుతూ.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయంపాలన లక్ష్యంగా ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని పద్నాలుగేళ్ల సుదీర్ఘ ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనదేనని




పేర్కొన్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ వంటి సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం పెద్ద చెరువు సమీపంలో జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ , సర్పంచులు నాగేల్లి జ్యోతి ప్రకాష్,, పులి రమేష్, మచ్చిక రవి, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జులు గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, మామిళ్ళ మోహన్ రెడ్డి, సట్ల శ్రీనివాస్ గౌడ్,మండల సర్పంచుల ఫోరం మాజీ చైర్మన్ నాన బోయిన రాజారాం యాదవ్ మాజీ సర్పంచులు గుండాల కుమార స్వామి, గన్నె బోయిన చేరాలు, ఊరటి అమరేందర్, గోనెల పద్మ నరహరి, మాజీ ఎంపీటీసీ లు జన్ను జయరావు , వైనాల వీరస్వామి, పోడేటి ప్రకాశం, పాలెపు రవీందర్ రావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగేల్లి శ్రీనివాస్, మద్ది మేడారం మాజీ చైర్మన్ చిట్యాల సీతారాం రెడ్డి, బోట్ల పవన్, పాండవుల రాంబాబు, వార్డు సభ్యులు నాగేల్లి అనిల్, కనకం నవీన్, మాజీ ఉప సర్పంచ్ దాసరి నాగేశ్వర్ రావు, గుండాల శ్రీశైలం, పోతునూరి సుభాష్, బూస సదయ్య, వేల్పుల రవి, మైల గాని సురేష్, గోల్య, సురేందర్, పుట్ట రవి, చందర్, రాజు యూత్ నాయకులు మేడిపల్లి రాజు, సద్దాం, మధు, రెడ్డి ప్రశాంత్, గుండాల సుమన్, పెండ్యాల మహేందర్, కొత్తపల్లి రామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ కు కౌన్సిలర్లకు భారీ సన్మానం



**నేటిధాత్రి,యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట ఆర్యవైశ్యులు ప్రతి అమావాస్య రోజున పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టదరు, ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ఎన్నికైన చైర్మన్ వాణి భరత్ గౌడ్ గారికి, మరియు పదిమంది కౌన్సిలర్లకు ఆర్యవైశ్య పెద్దలు ఘనంగా సన్మానించారు. సన్మాన అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు టిఆర్ఎస్ నాయకులు సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆర్యవైశ్యులు తడిక వెంకటేష్, తాళ్లపల్లి నాగరాజు, వెళితే భాస్కర్, నువ్వుల రమేష్, రంగ సత్యం, లింగ సత్యం, ఎలకంటి మోహన్, నంగునూరు భాను, బాలేష్ గుప్తా, బెల్లీదే అశోక్, లక్ష్మీనారాయణ గుప్తా, అర్థం శీను, కొండూరి నరసింహ, బెలిగా నరసింహ, కూరెల్లి నరసింహ, ప్రొద్దుటూరు వేణుగోపాల్, నగేష్ గుప్తా, పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

# 18 నుంచి యాదగిరిగుట్ట జాతర




**నేటిధాద్రి,యాదగిరిగుట్ట:** ముస్తాబవుతున్న యాదగిరిగుట్ట ఈనెల18 వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావస్తున్నాయి. బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టాలు 24న ఎదుర్కోళ్ల ఉత్సవం 25న కళ్యాణోత్సవం, 26న రథోత్సవం, 27 న చక్రతీర్థం మొత్తం 11 రోజులపాటు హంగ రంగ వైభవంగా జరగనున్నాయి. యాదగిరిగుట్ట పైన, పట్టణంలో ప్రధాన రహదారి నీ విద్యుత్ కాంతిలతో అలంకరిస్తున్నారు. పెద్ద పెద్ద విద్యుత్తు దీపాల కళాఖండాలను ఏర్పాటు చేస్తున్నారు.. బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు సకల వసతులు కల్పిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు రెండు కోట్ల బడ్జెట్ కేటాయించారు అని ఈవో భవాని శంకర్ తెలియజేశారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన గౌడ సంఘం నేతలు



**భూపాలపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను మంగళవారం తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలుపొంది, ఇటీవలె చైర్మన్ గా బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాస్ లు ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం నేతలు వారికి శాలువాలు కప్పి, స్వీట్లు పంచి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ చైర్మన్ గా బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాస్ లు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. కష్టపడి పని చేసే వాళ్లకు పదవులు దక్కడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తూనే, గౌడ సంఘం సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. భూపాలపల్లిలో గౌడ సంఘం కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం తో పాటు, గౌడ కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి నర్సింగం గౌడ్, గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్, జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య గౌడ్, కంకటి రాజవీరు గౌడ్, తడుక సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, నాగపురి సమ్మయ్య గౌడ్, గైని ఎల్లగౌడ్, సదానందం గౌడ్, జగన్ గౌడ్, రమేష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గండి చిరంజీవి గౌడ్, కె.వి అశోక్ గౌడ్, చిర్రా అశోక్ గౌడ్, గట్టు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు


# జహీరాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చైర్మన్గా యూనుస్ ఏకగ్రీవం

**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ చైర్మన్ గా మహ్మద్ యూనూస్, వైస్ చైర్మన్ గా కొత్తకాపు శిరీషారెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికకు సంబంధించి నిర్ణీత సమ యానికి ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్తో సహా 20 మంది కాంగ్రెస్ సభ్యులు మున్సిపల్ కార్యా లయానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సహా 19మంది బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేరుకున్నారు. కోరం సభ్యులందరూ హాజరైన అనంతరం ప్రత్యే కాఅధికారి చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియను చేపట్టారు. చైర్మన్ గా యునస్, వైస్ చైర్మన్ గా శిరీషారెడ్డి ఎన్నికవగా వారికి అభి నందనలు తెలిపారు

# మెట్‌పల్లి పట్టణంలో కలుషిత నీటి సమస్య

**అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలవిజ్ఞప్తి**



**మెట్‌పల్లి,నేటిదాత్రి:** మెట్ పల్లి పట్టణంలోని 14వ వార్డులో మిషన్ భగీరథ నల్ల ద్వారా వచ్చే తాగునీరు కలుషితంగా వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కిరాయికి ఉంటున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయంపై గృహిణి ఎశమేని నాగవ్వ మాట్లాడుతూ:మేము కిరాయికి ఉంటున్నాం. ఈ ఇంట్లో బోర్ లేదు. నల్ల నీరే మా కుటుంబానికి ఆదారం. కానీ ఇలా మురికి, కలుషిత నీరు వస్తే త్రాగడానికి, స్నానానికి, వంటకు, బట్టలు ఉతకడానికి ఎలా ఉపయోగించాలి?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ, చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలకు ఈ పరిస్థితి మరింత ప్రమాదకరమని తెలిపారు. కలుషిత నీరు వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎశమేని నాగవ్వ తో పాటు స్థానికప్రజలుఅధికారులకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించినీటి నాణ్యతను పరీక్షించాలనిపైప్‌లైన్లను పరిశీలించాలనిశుద్ధమైన తాగునీరు సరఫరా చేయాలనిడిమాండ్ చేస్తున్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# మెట్పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం వారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లకు సన్మానం



**మెట్ పల్లి (రవిరం),నేటిధాత్రి:** మెట్ పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం వారి ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణ మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన మైలారపు లింబాద్రి ని వైస్ చైర్మన్ గా నియమితులైన ఓంకారి నవీన్ ని 23వ వార్డు కౌన్సిలర్ గా కోయల్కర్ ప్రవంతి లింగేశ్వర్ ని సాతనంగా ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా సంఘ భవనంలో సంఘ అధ్యక్షులు కొండ మురలి శాలువ సభ్యులు వారిని ఘనంగా శాలువతో సన్మానం చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ మీ అందరి సహకారంతో మున్సిపల్ చైర్మన్ గా నియమితుల కావడం సంతోషకరమని మీకు ఏ సహాయం కావాలన్నా తన వద్దకు ఎప్పుడైనా రావచ్చని మీకు ఎల్లప్పుడు సహాయ సహకారం అందిస్తానని అలాగే పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ అధ్యక్షులు కొండ మురలి కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్ కోశాధికారి మద్దె నవల్ల స్వామి ఉపాధ్యక్షులు ఎదులాపురం కుమార్ గౌరవ అధ్యక్షులు కొడిమ్యాల వెంకటస్వామి మ్యాడవు అశోక్, గడిపెల్లి నారాయణ భూమేశ్వర్ చంద్రగిరి రామకృష్ణ మ్యాడవు శ్రీనివాస్,రవి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జమ్మికుంట నూతన పాలకవర్గం

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్......జమ్మికుంట,కరీంనగర్ జిల్లా**



**జమ్మికుంట,నేటిధాత్రి:**మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకోవడం పట్టణ ప్రజల అభివృద్ధి పట్ల ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ప్రమాణస్వీకారం అనంతరం నూతన పాలకవర్గం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ని మర్యాదపూర్వకంగా కలిశారు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో నూతన మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావేద్) , కౌన్సిలర్ ఫిరోజ్ ఖాన్ కలిసి కేటీఆర్ ని భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. జమ్మికుంట పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఆధునిక రహదారులు, మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు, పట్టణ సౌందర్యీకరణ వంటి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి అనుకూలమని, జమ్మికుంట పట్టణంలో మరింత వేగంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రతి వర్గానికీ న్యాయం చేసే విధంగా పాలన అందిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వం మార్గదర్శకత్వంలో జమ్మికుంటలో అభివృద్ధి నూతన దశ ప్రారంభమైందని నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ధీమా వ్యక్తం చేశారు

# సొసైటీ ఏర్పాటు కోసం వినతి



**నిజాంపేట,నేటిధాత్రి:**నూతన సొసైటీ ఏర్పాటు చేయాలని గ్రామాల సర్పంచులు డీసీవో కరుణాకర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్, నగరం, నంద గోకుల్ గ్రామాలకు సొసైటీ లేకపోవడం వల్ల రామాయంపేట సొసైటీ పై ఆధార పడవలసి వస్తుందని తమ సొసైటీ తమకు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి, నాలి అంజమ్మ లక్ష్మా గౌడ్, సుతీల సురేష్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, ఉడెపు కృష్ణ, లింగం, లింగం గౌడ్, రవి, కుమార్ తదితరులు ఉన్నారు.

# అతివేగం కారణంగా బోల్తా పడ్డ బోలోరో ఒకరికి గాయాలు



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ హైవే సంగారెడ్డి మెయిన్ రోడ్డులో ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగమే దీనికి కారణమని చెబుతున్నారు. స్కూటర్ నడుపుతున్న షాక్, బొలెరో కారును అధిగమించడానికి ప్రయత్నించగా. బొలెరో కారు బోల్తా పడింది, ఒక ట్రాన్స్‌జెండర్ వ్యక్తికి గాయమైంది, అతని చేయి తెగిపోయింది. అతన్ని వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. స్కూటర్ నడుపుతున్న వ్యక్తి పరారీలో ఉన్నట్టు సమాచారం.

# ఘనంగా కెసిఆర్ 72 వ జన్మదిన వేడుకలు

**బిఆర్ఎస్ గణపురం మండల అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి**



**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సూరీడు,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకులు,భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ పార్టీ) వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందిఅనంతరం కేకు కట్ చేసి స్వీట్లు,పండ్లను పంచి బాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలను నిర్వహించారుఅనంతరం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి,దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో తెలంగాణ ను తన పాలన దక్షతతో మొదటి స్థానంలో నిలిపిన తెలంగాణ జాతిపిత కెసిఆర్



అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి మాండలికంలో లోతుగా పాతుకుపోయిన శక్తివంతమైన, భావోద్వేగభరితమైన తరచుగా కవితాత్మకమైన తెలుగు ప్రసంగాలకు ప్రసిద్ధి కెసిఆర్ అని అన్నారు..
.కెసిఆర్ తరచుగా ఆత్మగౌరవం,రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం మరియు పేదల అభివృద్ధి కోసం పాటుపడిన మహానేత అన్నారు. తన పది యేండ్ల పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను,అభివృద్ధికార్యక్రమాలను జోడెద్దులాగా ముందుకు తీసుకెళ్లారు..కుల మతాల వివక్ష లేకుండా పాలించిన మహనీయుడు కెసిఆర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలం బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,ఉద్యమకారులు, నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు కెసిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**నడికూడ,నేటిధాత్రి:**నడికూడ మండల కేంద్రం తో పాటు వరికోల్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరికోల్ గ్రామంలోని శ్రీరామలింగేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి,హనుమకొండ విద్యార్థి సంఘం విభాగం జిల్లా కో ఆర్డినేటర్ పోరెడ్డి రఘుపతి,మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, వరికోల్ గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి,ఉపసర్పంచ్ భుజంగరావు మాట్లాడుతూ తెలంగాణ వస్తుందో రాదోఅన్న



అనుమానాన్ని అసాధ్యాన్ని సుసాధ్యం చేసి, ఉద్యమ దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన అపర భగీరథుడు,మన ప్రియతమ నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ధీశాలి కెసిఆర్,ఆయన లేనిదే ఈరోజు స్వరాష్ట్ర స్వప్నం సాకారమయ్యేది,కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులతో బీడు భూములను పచ్చని పొలాలుగా మార్చారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత ఆయనది. రైతు బంధు,రైతు బీమా వంటి పథకాలు దేశానికే దిక్సూచిగా నిలిచాయి రాజకీయ నాయకుడిగానే కాకుండా,ఒక కవిగా, సాహితీవేత్తగా,తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడుకెసిఆర్ మరిన్ని వసంతాలు పూర్తి చేసుకుని,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,వారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు మరింత సుఖసంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నందికొండ జయపాల్ రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు తిప్పర్తి సాంబశివరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లింగాల తిరుపతి,మాజీ సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి,రావుల కిషన్,ఉపసర్పంచ్ రాసమల్ల మల్లికార్జున్,కంకణాల వినయ్ గౌనెల్ శరత్,రామ్ చందర్ వీరమల్ల మల్లారెడ్డి,కిన్నెర మణి,సంఘని వేణు దేవేందర్ రావు,కాందాల అశోక్,కోడెపాక నరేష్, నారగని రాకేష్,మధుకర్ బాబా,శ్రీధర్,తదితర బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాల నేటిధాత్రి:**చిట్యాల మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలంగాణ జాతిపిత కేసిఆర్ 72వ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, కస్తూర్బా పాఠశాలలో పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ యాదవ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, యూత్ మండల్ ప్రెసిడెంట్ ఠాటం నవీన్,వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల సురేష్,నాయకులు, మడికొండ రవీందర్రావు, ఏరుకొండ రాజేందర్, కైలాపూర్ సర్పంచ్ కొడారి ఓదెలు, అర్ సి పూర్ సర్పంచ్ గాజె అశోక్, టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్, నాయకులు పాండ్రాల వీరస్వామి, మురహరి తిరుపతి, జెట్టి కుమార్, కొదారి రవి, శ్రీను, కిరణ్ రాజేందర్, సాదా మల్లయ్య, సోమల నాగరాజ్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రవి,వీరారెడ్డి, జీలు, శ్రీను, రాజు, క్యాతం రమేష్, పార్లపెల్లి భద్రయ్య, చందు, దుర్గాప్రసాద్, నేపాలి రాజేష్, పుట్టపాక నరసింహ, గుర్రం సుశ్రుతు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి,నేటిధాత్రి:**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తమ అధినాయకుడు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈరోజు ఉదయమే బీ ఆర్ ఎస్ శ్రేణులు పాలమూరు చౌరస్తాలో గుమిగూడారు.. బీఆర్ఎస్ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, తెలంగాణ ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల మధ్యన కేక్ కట్ చేసి తమ బాస్ కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ, బీఆర్ఎస్ శ్రేణులు ముక్త కంఠంతో లాంగ్ లీవ్..లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు..బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం... నిన్న ఆమనగల్ లో జరిగిన పరిణామం బీ ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ ను మభ్యపెట్టి తమ పార్టీలో చేర్చుకుని రాజకీయాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. ఆమనగల్ మున్సిపాలిటీలో ఒక్కటంటే ఒక్క కౌన్సిలర్ స్థానం గెలిచిన కాంగ్రెస్ లోపాయికార ఎత్తుగడలతో చైర్మన్ కుర్చీ దక్కించుకోవడం సిగ్గుచేటని.. ఢిల్లీ నుండి గల్లీ దాకా ఎక్కడలేని విధంగా కాంగ్రెస్ బీజేపీతో కలిసిపోవడం ఇక్కడి నాయకులకే చెల్లిందని ఓటర్లు సిగ్గుపడుతున్నారని.. ప్రశ్నించిన మా పార్టీ నాయకుడు ఉప్పల వెంకటేష్ పైన.. బీఆర్ఎస్ కార్యకర్తలపైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ తో అంబేద్కర్ కూడలిలో రాస్తారోకో నిర్వహించి.. కాంగ్రెస్..బీజేపీలు చేసినవి నీచ రాజకీయాలని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారులకు వినతి పత్రం ఇచ్చిన నాయకుడు

**నాసిరకంగా ఇప్పలపల్లి, పర్లపల్లి బీటీ రోడ్ నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**
**ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ.**



**భూపాలపల్లి ,నేటిధాత్రి:**మొగుళ్లపల్లి మండలంలోని ఇప్పలపల్లి నుండి పర్లపల్లి వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటి రోడ్ నాణ్యత లేకుండా, నాసిరకంగా నిర్మిస్తున్నారని, సదరు కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి అనేక ఇబ్బందులు పడి ప్రయాణం చేసిన ప్రయాణికులు నూతన బీటి రోడ్ మంజూరు అయ్యింది,సాఫీగా ప్రయాణం చేయవచ్చు అని అనుకున్న ప్రయాణికుల ఆశలు అడియాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.నూతన బీటి రోడ్ కనీసం ఒక ఇంచు కూడా తారు పోయకుండా కాంట్రాక్టర్ ఇష్టారీతిన వ్యవహరిస్తూ రోడ్ నిర్మాణం చేస్తున్నారని, పర్యవేక్షించవలసిన అధికారులు కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నారని, రోడ్ నిర్మాణం ఇలాగే జరిగితే మున్ముందు మున్ముందు రోడ్ మొగిలిపోతుందని,తొందరలోనే గుంతలమయం అవుతుందని,ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజా ధనం వృధా కాకుండా, నాణ్యతగా బీటి రోడ్ నిర్మాణం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, నియోజకవర్గ ఇంచార్జి శిలపాక హరీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# సింగరేణి సంస్థలో ఎస్సీఎ ఎస్టి కార్మికుల ఎదుర్కుంటున్న పలు సమస్యలపై చర్చించిన

**ఎస్సీ ఎ ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు.**



**బెల్లంపల్లి,నేటిధాత్రి:** ఈ రోజు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ని అలాగే, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఐ ఈ డి కిరణ్ కుమార్ ని, నూతనంగా ఏరియాకు బదిలీ పై వచ్చిన డి.జి.ఎం పర్సనల్ సిహెచ్.అశోక్ ని మర్యాద పూర్వకంగా కలిసి,సింగరేణి లోని కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలపైన మాట్లాడడం జరిగినది ముఖ్యంగా సింగరేణి సంస్థలో ఎస్సీ ఎ ఎస్టి కార్మికులు ఎదుర్కుంటున్న పలు సమస్యలు.అలాగే సింగరేణి కార్మికులకు రావలసిన పదోన్నతుల విషయం ఆర్ ఓ ఆర్ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ లో కార్మికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రమోషన్స్ వచ్చే విధంగా చూడాలని. జిఎం ని కోరడం జరిగినది. జిఎం సానుకూలంగా స్పందిస్తూ ఆర్ ఓ ఆర్ విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూస్తానని అర్హులైన కార్మికులకు తక్షణమే రిజర్వేషన్ ఫలాలు అందేలా చూస్తానని అన్నారు
ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

# నూతన నాయి బ్రాహ్మణ కమిటీ



## పరకాల మండల అధ్యక్షునిగా ముల్కనూరు రాములు ఎన్నిక

**పరకాల,నేటిధాత్రి:** నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పరకాల,నడికూడ మండలాల కమిటీ ఎన్నికలు పరకాల ఎఫ్ జె ఫంక్షన్ హాల్ లో నిర్వహిచడం జరిగినది. పరకాల మండల కమిటీ అధ్యక్షులుగా ముల్కనూరి రాములుని,ప్రధాన కార్యదర్శిగా చెన్న మహేందర్,మరియు నడికూడ మండల కమిటీ అధ్యక్షులు గా వరికోల్ రవి కురిమిండ్ల ప్రధాన కార్యదర్శిగా చెన్న సాంబయ్య ని, మరియు రెండు మండలాలకు ఉమ్మడి కోశాధికారిగా ముల్కనూరి రఘును ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.రెండు మండలాలకు కార్యవర్గ సభ్యులుగా నాగవెల్లి నరేష్,చిక్కుల ప్రశాంత్,ఓదెల స్వామి,తూముల విజయ్,నాగవెల్లి ఎల్లన్న,చెన్న సంజయ్ కుమార్ ముల్కనూరి రాజ్ కుమార్ మార్,చెన్న రాజష్, మాచర్ల రాజు,చెన్న సుదర్శన్ లను నియమించారు.

# పలువురు నాయకుల పరామర్శ.



**చిట్యాల, నేటిదాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండల కేంద్రానికి చెందిన రౌతు రాజయ్య గత కొద్దిరోజులుగా అనారోగ్యం తో బాధపడుతు నిన్న రాత్రి వారి స్వగృహం లో మృతిచేందగా నేడు వారియొక్క మృతదేహానికి నివాళి అర్పించి వారియొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గ్రామ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, చిట్యాల మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు చిట్యాల 4 వ వార్డు మెంబెర్ తౌటం నవీన్ వారి వెంట బిజెపి నాయకులుమైదం శ్రీకాంత్ వల్లాల ప్రవీణ్ బి ఆర్ ఎస్ జిల్లా మండల నాయకులు బైరం భద్రయ్య నేపాలి రాజేష్ గుండా సురేష్ ముడుతనపల్లి రాజు గుర్రం సుస్రూత్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



▸▸రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు– కలెక్టర్లు,ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని,ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని,బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు,ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు



తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని,పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి – కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కి నూతనంగా జాయిన్ అయిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ తిరుపతి ని గుండాల మండల పాయం, పొంగులేటి యువసేన కో ఆర్డినేటర్ ఎస్కె ఖదీర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దార అశోక్ అధ్యక్షతన గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఏఎంసి డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాంకుడోత్ బీకోజీ, బోడ వెంకటరామ్,ఎస్కె అబ్దుల్ నభి,ఎస్కె వాజీద్ పాషా, పాయం గణేష్, నూనావత్ నరసింహ, నూనావత్ రవి, ఇస్రార్, గడ్డం రాజేష్,పల్లపు రాజేష్, సనప రాంబాబు, వార్డు మెంబర్ జాటోత్ వీరన్న, అరెం నరసింహారావు, కాచనపల్లి గ్రామ పంచాయతీ నాయకులు, లింగగూడెం గ్రామ పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మేడ్చల్, నేటిధాత్రి:** మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి 74వ జన్మదిన సందర్భంగా ప్రతాప్ సింగారం ఆయన నివాసంలో మంగళవారం అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ తో కలిసి అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాంలో అలియాబాద్ మున్సిపల్ 11 వార్డు కౌన్సిలర్ సామల జశ్వంత్ రెడ్డి, 2 వార్డుకౌన్సిలర్ గురకాల దీప సాయి యాదవ్, ఏఎంసి డైరెక్టర్ తుంకి భిక్షపతి, మాజి ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఏళ్ల మల్లేశ , కాంగ్రెస్ పార్టి మున్సిపాల్ట్ బీసీ సెల్ అధ్యక్షులు గిర్మాపురం నర్సింగ రావు గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బగౌని భాస్కర్ గౌడ్, తంటం యాదగిరి, బండారి బాబు, నెమురి రామ్ ప్రసాద్, కోడూరి దినేష్, ముద్దం రాఘవ రెడ్డి, అబ్బగౌని వినోద్ గౌడ్, ఇప్ప మాధవ రెడ్డి, తుంకి లక్ష్మయ్య, నిరుడి బాలేష్, బండ సతీశ్, ఇనాయత్ ఖాన్ లక్ష్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమగ్ర సమాచార సర్వే త్వరగా పూర్తి చేయండి...

▸▸పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి.

▸▸కమిషనర్ ఎన్. మౌర్య...



**తిరుపతి, నేటిధాత్రి:** ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో కుటుంబ సమగ్ర సమాచార సర్వే, పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., బిపిఎస్ దరఖాస్తుల పరిష్కారం, నక్ష(రీసర్వే), పారిశుద్ధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా స్వర్ణ వార్డు కార్యదర్సులతో మంగళవారం కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి కుటుంబంలోని వారి యొక్క ఆర్థిక, సామాజిక, విద్య తదితర స్థితిగతులను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. నక్ష (రీసర్వే) పనులను గడువు లోపు పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర పన్నులను త్వరగా వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. బి.పిఎస్, ఎల్.ఆర్.ఎస్., దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. ఈ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని



సూచించారు. స్వర్ణ వార్డు కార్యదర్సులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కాలువల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించి, పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. కుటుంబ సమగ్ర సమాచార సర్వేకి వచ్చే మా స్వర్ణ వార్డు కార్యదర్సులకు సమాచారం అందించి సహకరించాలని, పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు,ఏసీపి లు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం వితరణ



**గుండాల, నేటిధాత్రి:** గుండాల ఎంపీపీఎస్ పాఠశాలకు 1990–1994 ఒకటి నుండి 5వ తరగతి మరియు 1998–1999 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తవిడిశెట్టి రాంబాబు, వాంకుడోత్ భీకోజి, ఈసం రాజశేఖర్,వాగబోయిన కౌసల్య, జవ్వాజి అరుణ,బి కౌసల్య,కోర్స ఆదినారాయణ, పి కాంతారావు,ఊకే వెంకటేశ్వర్లు,నునావత్ నరసింహ రావు, పాఠశాల హెచ్ఎం రమేష్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి ,వెన్నెల, ప్రమీల, శరత్ బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలకు సౌండ్ సిస్టం అందించడం చాలా సంతోషమని పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధిలో వారి సహకారం తీసుకుంటానని పాఠశాలను ముందుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. సౌండ్ సిస్టం అందజేసిన 1998–1999 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.

# ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ ఘనవిజయం సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నేతలు

**మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ఎంపీ మల్లు రవి గారు**



**నాగర్‌కర్నూల్, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్స్ వైస్ చైర్ పర్సన్ మొత్తం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన డిస్టిక్ ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి ఎంపీ మల్లు రవి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి గారు వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి గారు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివారెడ్డి గారు

# ఇంద్రేశం మున్సిపాలిటీని కైవసం చేసుకున్న బిఆర్ఎస్



▸▸నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్..

▸▸నూతన చైర్మన్ గా కుశంగుల ప్రమీల.. వైస్ చైర్మన్ గా పట్లోళ్ల హరీష్ రెడ్డి..

**పఠాన్‌చెరువు, నేటిధాత్రి:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో.. పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారి నేతృత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ కుశంగుల ప్రమీల చైర్మన్ గా, బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల హరీష్ రెడ్డి వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పరిపాలన అందించాలని ఆయన కోరారు. మున్సిపాల్టీల అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడంజరిగిందని..త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అందజేస్తున్న ఎస్ఐ బోరగాల అశోక్



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన ఉల్వపాటి శ్రీను సుమారు రూ. 14 వేల రూపాయల విలువచేసే తన మొబైల్ ఫోన్ పోగొట్టుకొని..మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఎస్ఐ బోరగాల అశోక్ మొబైల్ ఫోన్ ను కనుగొనాల్సిందిగా సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ కానిస్టేబుల్ ఏ జ్యోతిని ఆదేశించారు. దీంతో ఎస్ఐ బోరగాల అశోక్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ ఏ

**సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతికి ప్రశంసల వెల్లువ**

జ్యోతి సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయడంతో..సాంకేతిక సహకారంతో మొబైల్ ఫోన్ ను గుర్తించారు. గుర్తించిన మొబైల్ ఫోన్ ను మొగుళ్లపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ బాధితునికి స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. విజయవంతంగా మొబైల్ ఫోన్ ను కనుగొన్న కానిస్టేబుల్..సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ జ్యోతికి పలువురు ప్రశంసలు కురిపించారు. నిరంతరం 24 గంటల పాటు ప్రజాసేవకు అంకితమవుతున్న మొగుళ్ళపల్లి పోలీసుల సేవలకు ప్రజలు ఫిదా అవుతున్నారు.

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ ఎలిగేటి తిరుపతి



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉపాధి హామీ పనులతో నిరుపేద ప్రజలకు జీవనోపాధి కలుగుతుందన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని..ఉపాధి పొందాలన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో మంచినీటి సౌకర్యం, వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.

# గిరిజన బాలికల గురుకుల పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూలు, నేటిధాత్రి:** అచ్చంపేట మండలంలోని ఐనోల్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గారు తనిఖీ చేశారు . విద్యార్థులకు అందుతున్న వసతులు భోజన నాణ్యత పరిశుభ్రతపై సమగ్ర పరిశీలన కిచెన్ షెడ్ కూరగాయలు బియ్యం పప్పులు ఇతర సరుకులను స్వయంగా పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లోనూ మెనూ ప్రకారం వంటలు చేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు ఆహార నాణ్యతలో రాజీ పడొద్దు అని వంటల్లో ఎలాంటి పొరపాట్లు చేయొద్దని సిబ్బందికి హెచ్చరిక చేశారు శుభ్రమైన వాతావరణం కల్పించాలని రాబోయే 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక



ప్రణాళికలు రూపొందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని విద్యార్థులకుజిల్లా కలెక్టర్ సూచించారు



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.



"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# జోరు వర్షంలో..మొక్కజొన్నతో ఇలా ట్రై చేయండి!



**నేటిధాత్రి,డెస్క్:**
చిటపట వర్షంతో వాతావరణం కాస్త ఆహ్లాదకరంగా హాయిగా ఉంటుంది. ఈ చలిలో చక్కగా వేడి వేడి పకోడీలు లేదా అప్పుడే కాల్చిన మొక్కజొన్న కంకిలు తింటుంటే సామిరంగా..ప్రాణం భలే హాయిగా ఉంటుంది. ప్రస్తుతం ఉరుకులు పరుగులు జీవితం కారణంగా అలాంటి ఆనందాలే మరిచిపోతున్నాం. దీనికి తోడు అందరూ ఉద్యోగాలు, చదువులు పేరుతో పట్టణాల బాటపట్టడంతో..అవన్నీ మర్చిపోవాల్సి వస్తుంది.
ఐతే పట్టణాల్లో వాటి ప్లేస్లో మార్కెట్లో ఎక్కువగా స్వీట్కార్న్లు వచ్చాయి. కనీసం వీటితో ఈ జోరు వానలో నాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవచ్చు హాయిగా. ఈ స్వీట్ నాటు మొక్కజొన్నలు స్థానంలో వచ్చిన ఈ స్వీట్ కార్న్తో అలనాటి ఆ సంతోషాన్ని ఆస్వాదిద్దామా! ఇక ఆలస్యం ఎందుకు వాటితో చేసే స్నాక్ ఐటెం ఏంటో చూసేద్దాం

స్వీట్ కార్న్ వడలు తయారీ విధానం
కావాల్సిన పదార్థాలు
స్వీట్ కార్న్ పెద్దది–ఒకటి
జీలకర్ర– 1 టేబుల్ స్పూన్
ఎండు మిర్చి పొడి–1 టేబుల్ స్పూన్
సెనగపిండి– 3 టేబుల్ స్పూన్
బొంబాయి రవ్వ–1 టేబుల్ స్పూన్
బియ్యపిండి–1 టేబుల్ స్పూన్
సన్నగా తరిగిన కొత్తిమీర, వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికమ్ (సరిపడా) తయారీ విధానం: స్వీట్కార్న్ఉడికించుకుని వలిచి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ తర్వాత పైన చెప్పినవి ఓ మిక్సింగ్ బౌల్లోకి తీసుకుని, రుబ్బిన స్వీట్కార్న్ మిశ్రమంలో కలుపుకోవాలి.,రుచికి సరిపడా ఉప్పు వేసి వడలు మాదిరిగా చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి లేదా నాన్స్టిక్ పాన్లో కొద్ది మోతాదు. ఆయిల్ వేసుకుని డీప్ ఫ్రై చేసుకోవాలి. ఆ తర్వత వాటిని టమాటా, పుదీనా చెట్నీ గానీ, టమాటా కెచప్తో గాని తింటుంటే ఆ రుచే వేరబ్బా!

## స్వీట్కార్న్.. మొక్కజొన్న.. రెండింటిలో ఏవి మంచివంటే..

దేశీబుట్ట అంటే మనకు వర్షాకాలంలో లభించే మొక్కజొన్న కంకులు అని అర్థం. అసలు చాలా మందిలో ఈ కంకులు తింటే మంచిదేనా అనే అనుమానం కలగడం సహజం. వీటితో పాటు స్వీట్కార్న్ కూడా ఎక్కువగా లభిస్తాయి.. ఈ రెండింటిలో ఏవి ఆరోగ్యానికి మంచివంటే..

**హైలైట్:**
మొక్కజొన్నలో చాలా రకాలు స్వీట్ కార్న్, మొక్కజొన్నలో ఏది ఆరోగ్యమంటే..
మొక్కజొన్న కంకుల బిజినెస్ కూడా విస్తరిస్తుంది. చాలా చోట్ల రహదారుల పక్కన మొక్క జొన్న కంకులను అమ్ముతూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులలో కూడా రెండు రకాలు ఉంటాయి. అవి 1) స్వీట్ కార్న్ 2) దేశీబుట్టా. స్వీట్ కార్న్ అనేది ఏడాది పొడవునా, సీజన్ లతో సంబంధం లేకుండా మనకు లభిస్తూ ఉంటుంది. కానీ దేశీబుట్టా మాత్రం మనకు కేవలం వర్షాకాలం సీజన్ లో మాత్రమే లభిస్తుంది. కావున అనేక మంది వర్షాకాలం సీజన్ లో దేశీబుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు ఆసక్తిని చూపిస్తారు. ఈ మొక్క జొన్న కంకులకు ధర కూడా అంతలా ఉండకపోవడంతో అనేక మంది ఈ వర్షకాలం సీజన్ లో వీటిని ఖరీదు చేసి రకరకాల ఆహార పదార్థాలు, పాయసాలు చేసుకుంటూ ఉంటారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు మొక్క జొన్న కంకులు తినేందుకు ఎదురుచూస్తూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులతో మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పెద్దగా ఎవరూ పట్టించుకోరు. కేవలం ఈ మొక్క జొన్న కంకులను ఒక్క రోజు మాత్రమే తింటారు కనుక ఎటువంటి ఆందోళనలు, భయాలు పెట్టుకోకుండా తృప్తిగా వాటిని ఆరగిస్తారు. ఈ రెండు రకాల మొక్క జొన్న కంకులతో అనేక రకాల వెరైటీలను చేసుకోవచ్చు. కంకులతో పిండిలా చేసుకుని గారెలు లేదా వాటిని రుబ్బుకుని పాయసంలా చేసుకుని ఆరగిస్తారు. అంతే కాకుండా వేరే రకాల ఆహార పదార్థాలను కూడా చేసుకుంటారు.
కానీ కొంత మందిలో ఒక రకమైన సందేహం కలుగుతుంది. అసలు స్వీట్ కార్న్ మరియు దేశీబుట్టా జాతులలో ఏది ఆరోగ్యానికి మంచిది? అని. ఈ ప్రశ్నకు న్యూట్రీషియనిస్టులు ఏం చెప్పారో ఇప్పుడు చూద్దాం. మనకు ఏడాది పొడవున లభించే స్వీట్ కార్న్ కానీ కేవలం వర్షాకాలంలో మాత్రమే లభించే దేశీబుట్టాను కానీ తీసుకున్నపుడు దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. దేని ఆకర్షణ విధానాలు దానికే ఉంటాయి. కావున ఈ రెండు వెరైటీలలో ఏది ఉత్తమం అని చాలా మంది ఆలోచిస్తారు. ఒక వ్యక్తి రెండు రకాల వెరైటీలను తీసుకున్నపుడు ఏ వెరైటీ ఉత్తమంగా పని చేస్తుందనే విషయం గురించి ప్రముఖ సెలబ్రెటీ న్యూట్రీషియనిస్ట్ ఒకరు ఈ విధంగా చెప్పుకొచ్చారు. ఆయన సోషల్ మీడియా వేదిక ఇన్స్టాగ్రామ్లో ఒక సుదీర్ఘ పోస్టును పంచుకున్నారు. ఆయన చెప్పిన దాని ప్రకారం..
స్వీట్ కార్న్ ను హైబ్రిడ్ విత్తనాల నుంచి పండిస్తారు. ఈ జాతి మొక్క జొన్న కంకులు పెరిగేందుకు చాలా రకాల పోషకాలు అవసరం ఉంటాయి. ఇది చాలా తీపిగా ఉండడం వలన దీనిలో ఉండే పోషకాల సాంద్రత కూడా తక్కువగా ఉంటుంది. ఇది పండేందుకు మనం చాలా రకాల పురుగు మందులను వాడాల్సి వస్తుంది. ఇది పెద్ద మొత్తంలో పండించడం వలన దానిలో ఉండే పోషక విలువలు దెబ్బతింటాయి. ఇలా పురుగు మందులను అధికంగా వాడడం వలన పర్యావరణం దెబ్బ తింటుంది. మరియు వీటిల్లో ఉండే పోషక విలువలు హరించుకుపోతాయి. మరియు ఇందులో అధిక మొత్తంలో షుగర్ కంటెంట్, తక్కువ మొత్తంలో ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఈ విషయాన్ని అంతగా ఎవరూ పట్టించుకోరని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు.
మన దేశీయ మొక్క జొన్న రకం దేశీ బుట్టా విషయానికి వస్తే మాత్రం ఈ మొక్క జొన్న రకంలో దాదాపు 3000పై చిలుకు వెరైటీలు ఉన్నాయి. అంతే కాకుండా ఈ జాతి మొక్క జొన్న పంటను పెంచడం చాలా సులువు. ఇది కేవలం నీరు, ఎరువు లతో సులభంగా పెరుగుతుందని న్యూట్రీషియనిస్ట్ వివరించారు. ఈ మొక్క జొన్న జాతిని ఇతర పంటలలో అంతర పంటగా కూడా వేస్తారు. ఇలా అంతర పంటగా వేయడం వలన ఇవి ఎటువంటి తెగుళ్లు సోకకుండా ఉండేందుకు సహాయపడతాయి. కావున వీటికి పురుగుమందులు ఎక్కువగా పిచికారీ చేయాల్సిన అవసరం ఉండదు. ఈ మొక్క జొన్న పొత్తులు స్వీట్ కార్నా కాకుండా పరిపక్వత చెంది ఉంటాయి. ఇందులో ఉండే పోషకాల వలన శరీరంలోని బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. స్వీట్ కార్న్ లో అధికంగా ఉండే షుగర్ స్థాయిలు ఈ జాతి మొక్క జొన్న కంకులలోకి వచ్చేసరికి కాంప్లెక్స్ స్టార్చ్గా మార్చబడతాయి.



దేశీ బుట్టాలో ఉన్న అధిక ఫైబర్ కంటెంట్ వలన మన రక్తంలో ఉన్న గ్లూకోజ్ లెవల్స్ కూడా ఇంప్రూవ్ అవుతాయి. దీనివలన మన జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ అనేది ఏడాది మొత్తం పాటు లభిస్తుంది. కానీ దేశీ బుట్టా అనేది కేవలం రెయినీ సీజన్ లో మాత్రమే లభిస్తుంది కావున ఈ రెయినీ సీజన్ లో దేశీ బుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు మొగ్గు చూపమని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ తో పోల్చుకుంటే, దేశీ బుట్టా జాతి కంకులతో శరీరానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు కలుగుతుంది. అందువలన ఈ రెయినీ సీజన్ లో స్వీట్ కార్న్ కన్నా దేశీ బుట్టా కంకులను తీసుకోవడమే ఉత్తమంఅని న్యూట్రీషియనిస్టులు తెలిపారు.



స్వీట్ కార్న్ అనేది కేవలం రుచికరమైన స్నాక్ మాత్రమే కాదు, ఆరోగ్యానికి మేలు చేసే పోషక ఆహారంగా గుర్తింపు పొందింది. ఇందులో న్యూట్రిషన్ పరంగా ఎన్నో విలువైన అంశాలు ఉన్నాయి, ఇవి మన శరీరాన్ని శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు స్వీట్ కార్న్లో మెగ్నీషియం, ఐరన్, కాపర్, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యత, రక్త సంచారం, కండరాల పనితీరు వంటి అనేక ప్రాథమిక కార్యకలాపాలను సజావుగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణక్రియకు సహాయపడుతుంది స్వీట్ కార్న్లో ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణక్రియ మెరుగవుతుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లపిత్తం వంటి సమస్యలను ఇది తగ్గించడంలో సహాయపడుతుంది. పేగుల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఎముకలు, గుండె, కిడ్నీలకు మేలు ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. గుండె ఆరోగ్యంగా పనిచేయడానికి అవసరమైన పోషకాల్ని అందిస్తాయి. కిడ్నీల పనితీరుపైనా మంచి ప్రభావం చూపుతాయి. బరువు పెరగాలనుకునేవారికి ఉత్తమం ఒక కప్పు స్వీట్ కార్న్లో సుమారు 342 క్యాలరీలు ఉంటాయి. అధిక శక్తి అవసరమవుతున్నవారు లేదా బరువు పెరగాలనుకునే వారు తమ డైట్లో దీనిని చేర్చుకోవచ్చు. క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది స్వీట్ కార్న్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి, కోలన్ క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. షుగర్ ఉన్నవారికి ఉపయోగపడుతుంది స్వీట్ కార్న్లో ఉండే ఫైటోకెమికల్స్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. పేషెంట్లు తగిన పరిమితిలో తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. రోజువారీ ఆహారంలో స్వీట్ కార్న్ను చేర్చుకుంటే రుచి మాత్రమే కాదు, ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కూడా పొందవచ్చు. శక్తివంతమైన శరీరం, బలమైన ఇమ్యూనిటీ కోసం ఈ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తప్పనిసరిగా డైట్లో చేర్చండి.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులుసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**
చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్దకానికి చెక్..**
చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్దకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**
చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ తాగితే ఎన్నో లాభాలు..

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. చూసేందుకు ఈ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దానిమ్మ ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ ఆకుల్లో ఎన్నో ఔషధ విలువలు ఉంటాయి. దానిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే ఎంతో లాభం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్లను తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. దానిమ్మ ఆకుల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందించడంతోపాటు రోగాల నుంచి బయట పడేలా చేస్తాయి. దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగినా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.




**నిద్రలేమి సమస్యకు..**
దానిమ్మ ఆకుల నీళ్లను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే అసౌకర్యాన్ని తొలగిస్తాయి. కడుపు నొప్పి నుంచి బయట పడేలా చేస్తాయి. ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాలు తగ్గుతాయి. అజీర్తి, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. దానిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు తగ్గిపోతాయి.

**చర్మ సంరక్షణకు..**
దానిమ్మ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ఆకులతో పేస్ట్ను తయారు చేసి రాస్తుంటే చర్మంపై కలిగే అసౌకర్యం, దురద, గజ్జి, తామర, మొటిమలు వంటి చర్మ సమస్యలు తగ్గుతాయి. చర్మం వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ఉండే ఎరుపుదనం పోతుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో కణాలు పునరుత్తేజం చెందుతాయి. ముఖ్యంగా చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్ నియంత్రణకు..**
ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ప్రీ డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు మేలు చేస్తాయి. రోజూ ఈ నీళ్లను తాగుతుంటే షుగర్ను అదుపులో ఉంచుకోవచ్చు. దానిమ్మ ఆకులతో నీళ్లను తయారు చేసిన తరువాత గోరు వెచ్చగా ఉన్నప్పుడు సేవించాలి. అవసరం అనుకుంటే రుచి కోసం తేనె, నిమ్మరసం కలుపుకోవచ్చు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ఈ నీళ్లను తాగకూడదు. చిన్నారులకు ఈ నీళ్లను తాగించకూడదు. అలర్జీలు ఉన్నవారు కూడా ఈ నీళ్లను తాగడం మంచిదికాదు. దానిమ్మ ఆకులు చాలా శుభ్రంగా ఉండేవి తీసుకుని నీళ్లను తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

# బాదం టీ తో అనేక లాభాలు

రోజూ ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను సేవిస్తుంటారు. టీ, కాఫీలను తాగడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. శరీరం ఉత్తేజంగా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. తల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే టీ, కాఫీలను అతిగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అందుకు బదులుగా ఆరోగ్యకరమైన పానీయాలను తాగాల్సి ఉంటుంది. అలాంటి వాటిల్లో బాదం టీ కూడా ఒకటి. బాదం పాలతో లేదా బాదం పొడితో బాదం టీని తయారు చేస్తారు. ఇది రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా బయట కాకుండా ఇంట్లో బాదం టీని తయారు చేసి తాగితే దాంతో అనేక లాభాలను పొందవచ్చు. బాదంపప్పును పోషకాలకు గనిగా చెబుతారు. అందువల్ల బాదం టీ ని తయారు చేసి తాగితే రుచికి రుచి, పోషకాలకు పోషకాలను పొందవచ్చు.



**చర్మ సంరక్షణకు..**
బాదంపప్పులో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. విటమిన్ ఇ శరీర రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి విటమిన్ ఇ కి ఉంటుంది. ఇది చర్మాన్ని సైతం సంరక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలను తొలగిస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు.

**మెదడు ఆరోగ్యానికి..**
బాదంపప్పులో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే వారు బాదం టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఈ టీని చక్కెర లేకుండా సేవిస్తే షుగర్ లెవల్స్ను కంట్రోల్లో ఉంచుకోవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. బాదంపప్పులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పప్పులో పాలీ అన్శాచురేటెడ్, మోనో అన్శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి రక్త నాళాల్లో ఉండే కొవ్వును కరిగిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించవచ్చు.

**ఎముకల దృఢత్వానికి..**
ఈ టీని తాగితే ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. కొందరు భోజనం చేసిన తరువాత టీ తాగుతుంటారు. అది తాగితే అసిడిటీ వస్తుంది. కానీ బాదం టీని సేవిస్తుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ సమస్య తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. ఈ టీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. బాదం టీలో అనేక బి విటమిన్లు ఉంటాయి. ఇవి మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్గా ఉండేలా చేస్తాయి. బాదంపప్పులో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. కనుక మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా బాదం టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు



హైదరాబాద్, నేటిధాత్రి:
రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్





హైదరాబాద్, నేటిధాత్రి:
టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది. ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# 19న ఢిల్లీకి సీఎం రేవంత్ బృందం




హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.
ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం




హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఇదే విషయమై మరింత లోతుగా దృష్టి సారించడానికి, గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఇన్నోవేషన్ సెంటర్‌లను సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫ్యూచర్ సిటీలో జిసిసిల కోసం ఒక ప్రత్యేక జోన్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బయో ఏషియా సదస్సు–2026 జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్... లైఫ్ సైన్సెస్ రంగంలో గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిగ్యూటివ్‌లతో భేటీ అయ్యారు. ఫ్రాన్స్ లో తన ప్రపంచ ప్రధాన కార్యాలయంతో సనోఫీ నుండి విడిపోయిన గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెల్లా హెల్త్‌కేర్, దాని జిసిసి కార్యకలాపాలను 42,000 చదరపు అడుగుల సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీలను సృష్టించనుంది. జీపీఎఫ్ఏ ఇండోనేషియా విభాగమైన వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్–3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్. ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. ఎఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రైడెన్స్ ఐఎన్సీ, ఏఐ–ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత రానుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రాపె÷–లలెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస్తృతం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్



- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ. 73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ. 73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్–బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో–వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దదామని చెప్పారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఎఐ ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్, బీజేపీ పొత్తుకు మున్సిపల్ ఎన్నికలు తొలిమెట్టు




- మహిళలు, వృద్ధులు సహా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి
- మహిళలకు రూ. 2,500, పింఛన్ల పెంపు సహా హామీల అమలుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- మహిళలతో కలిసి ప్రజాభవన్ ముట్టడి
- కాంగ్రెస్ పార్టీ హామీల అమలుకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేస్తూ వరుస కార్యక్రమాలకు జాగృతి ప్రణాళికలు

హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్, బీజేపీ పొత్తుకు మున్సిపల్ ఎన్నికలు తొలిమెట్టు అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బీఆర్ఎస్ మద్దతుతోనే బీజేపీ రాష్ట్రంలో ఒకటో, రెండో మున్సిపల్ చైర్మన్ పదవులు దక్కించుకుందన్నారు. ఈ రెండు పార్టీల పొత్తుపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలు నిజమని మున్సిపల్ ఎన్నికల్లో తేలిందన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వాలని, వృద్ధాప్య, దివ్యాంగ సహా ఇతర పింఛన్లను పెంచాలని, కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వాలని, యువతులకు స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి మహిళా విభాగం నాయకులు, మహిళలతో కలిసి మంగళవారం బేగంపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ ను ముట్టడించారు. ప్రజాభవన్ ఎదుట ఎండలో బైఠాయించి కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ జోక్యం చేసుకొని మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు సహా ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయించాలని నినాదాలు చేశారు. జాగృతి నాయకుల ప్రజాభవన్ ముట్టడితో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి ప్రజావాణి అధికారులతో చర్చించి కల్వకుంట్ల కవిత సహా ఆందోళనకారులను ప్రజాభవన్ లోపలికి అనుమతించారు. కవిత సహా మహిళా నాయకులు ప్రజావాణి స్పెషల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ, కరీంనగర్, నారాయణపేట్ లో బీఆర్ఎస్ హాజరుకాకపోవడంతోనే బీజేపీకి మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులు దక్కాయన్నారు. బీఆర్ఎస్, బీజేపీల అంతర్గత సహకారం ఈ ఎన్నికలతో బహిర్గతం అయ్యిందన్నారు. నారాయణపేటలో జాగృతి నాయకురాలికి దక్కాల్సిన వైస్ చైర్ పర్సన్ పదవిని రెండు పార్టీలు కలిసి రాకుండా చేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరులో బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తామని గతంలో లీకులు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీల అమలుకు ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, ఉద్యమకారులు సహా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలు దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో సెక్రటేరియట్, అసెంబ్లీ ముట్టడిస్తామని.. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం అయ్యింది కాబట్టే నిలదీసేందుకు ఈరోజు ప్రజాభవన్ కు వచ్చామన్నారు. రోజూ ప్రజావాణిలో ప్రజలను కలుస్తానని చెప్పి సీఎం ఒక్క రోజు మాత్రమే ఇక్కడికి వచ్చారని గుర్తు చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను గుర్తు చేసేందుకు ప్రజాభవన్ కు వచ్చిన తెలంగాణ జాగృతి మహిళా, విద్యార్థి విభాగం నాయకుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు, దుర్భాషలాడారని.. పోలీసులు పద్ధతి మార్చుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. జాగృతి నాయకులను ఇక్కడికి పంపి వినతిపత్రం ఇద్దామని అనుకున్నామని.. తమ నాయకులను అరెస్టు చేస్తేనే ఇక్కడి వరకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రజాభవన్ కు వచ్చిన ప్రతి ఒక్కరి దగ్గర అప్లికేషన్ ఫాంలతో పాటు ఆధార్ కార్డులు ఉన్నాయన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే దాదాపు పూర్తి స్థాయి బడ్జెట్ ఇదేనని అందుకే ఆ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రైతులకు బోనస్ ఇచ్చి అదేదో ఘనకార్యంగా ఈ ప్రభుత్వం చెప్పుకుంటోందని.. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి కేవలం సన్నవడ్లకే బోనస్ ఇస్తూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను ఎగవేసే ప్రయత్నం చేస్తే జాగృతి ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని నిలదీస్తుందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడం సంగతి తర్వాత ముందు ఇస్తామన్న రూ. 2,500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### అంగన్ వాడీల్లో రాజకీయ జోక్యం సరికాదు

అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణలో రాజకీయ జోక్యం ఉండేలా ప్రభుత్వం జీవో ఇచ్చిందని, దానిని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పరిధిలో పనిచేస్తున్న అంగన్ వాడీలను గ్రామ పంచాయతీల పరిధిలోకి తేవడం సరికాదన్నారు. గర్భిణులు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించే అంగన్ వాడీలను యథాతథంగా కొనసాగించాలని కోరారు. అంగన్ వాడీ టీచర్లు, వర్కర్లు ప్రభుత్వం ఏ పని అప్పగించినా కష్టపడి పనిచేస్తారని.. అలాంటి వారిని ఇబ్బంది పెట్టే చర్యలకు ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు. ఇకనైనా అంగన్ వాడీలను అవమానించే చర్యలు ఆపాలన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ జీతాలు చెల్లించకుండా సంక్షేమ పథకాలకు నిధులు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి చెప్తున్నారని.. ఆరు నుంచి తొమ్మిది నెలల పాటు అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలకు వేతనాలు ఇవ్వకపోవడం ఎలా సమంజసమవుతుందో చెప్పాలని నిలదీశారు. అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు సహా చిన్న ఉద్యోగులకు వేతనాల పెంపుపై ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. ఆందోళనలో పెద్ద ఎత్తున మహిళలు, తెలంగాణ జాగృతి నాయకులు పాల్గొన్నారు.




### హామీలకు బడ్జెట్ కేటాయింపులపై జాగృతి ప్రత్యేక కార్యాచరణ

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఇప్పటికే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ భాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ నిర్వహించింది. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు సహా ఇతరులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మంగళవారం ప్రజాభవన్ ముట్టడించారు.
విద్య, వైద్యం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం సాధికాత, మహిళా సాధికారత, రైతు రుణమాఫీ సంపూర్ణ అమలు సహా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి పలు కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారు. రానున్న రెండు వారాలు బడ్జెట్ కు నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన, నిరసన కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# బాక్సింగ్‌లో మెరిసిన భీమారం గురుకుల విద్యార్థిని





హన్మకొండ, నేటిధాత్రి:
క్రీడల్లో పట్టుదల ఉంటే అద్భుతాలు సాధించవచ్చని భీమారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని టి. చరిష్మ (బైపిసి) నిరూపించింది. బాక్సింగ్ క్రీడలో వరుస విజయాలు సాధిస్తూ అటు కళాశాలకు, ఇటు జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.
చరిష్మ ఇటీవల జరిగిన వివిధ స్థాయిల పోటీల్లో తన ప్రతిభను చాటుకుంది.
వరంగల్‌లోని జేఎన్ఎస్ మైదానంలో జరిగిన యు–19 జిల్లా స్థాయి పోటీల్లో (19–01–2026) బంగారు పతకం సాధించింది.
హైదరాబాద్ లాలాగూడలో జరిగిన యు–19 రాష్ట్ర స్థాయి పోటీల్లో (27–01–2026 నుండి 29–01–2026 వరకు) పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచింది.
బెంగళూరులో జరిగిన యు–19 ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో (03–02–2026 నుండి 10–02–2026 వరకు) పాల్గొని సత్తా చాటింది.
ఇటీవల జనగామలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో (14–02–2026) మరోసారి బంగారు పతకం సాధించి తన ఫామ్ కొనసాగించింది.
గతంలో కూడా ఢిల్లీ మరియు బెంగళూరులలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న అనుభవం చరిష్మకు ఉంది.
చరిష్మ సాధించిన ఈ ఘనత పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఏ. సుభాషిణి దేవి, పి.ఇ.టి. ఎ. వనమాల, హౌస్ మాస్టర్ బి. ప్రియదర్శిని మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి బాక్సింగ్ వంటి కఠినమైన క్రీడలో రాణించడం అభినందనీయమని వారు కొనియాడారు. భవిష్యత్తులో చరిష్మ మరిన్ని అంతర్జాతీయ పథకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999